జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 24 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 27 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:34 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దిగొచ్చిన బంగారం ధరలు

### 3వేలకు పైగా తగ్గిన రేట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర

మిగతా1 2లో..

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

### భారీగా నష్టపోయిన రైతులు

హైదరాబాద్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి): ఇటీవలి అకాల వర్షాలు, వడగళ్లు బీభత్సం సృష్టించాయి. ఈవర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న

మిగతా 2లో..

# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

- వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి
- క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన
- ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు
- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- ఉగ్రదాడిలో వైమానిక దళ సభ్యుడు మృతి
- **తేజ్ హైల్యాంగ్‌గా గుర్తింపు**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం. అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు- అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని..

మిగతా 2లో..





## కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

- ఉగ్రవాదుల పిరికిచర్యగా పేర్కొన్న ధర్మాసనం
- మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు

మిగతా 2లో..

## కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

- శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమనాల ఏర్పాటు
- 6గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- కాశ్మీర్ నరమేధంతో సరిహద్దుల్లో పాక్ దళాలు

శ్రీనగర్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని

మిగతా 2లో..

# ఉగ్రవాదులను ఊరికే వదలం

- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్
- బాధిత కుటుంబాలకు ఓదార్పు
- **అండగా ఉంటామన్న అమిత్ షా**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత

మిగతా 2లో..

## పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి

- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు
- మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ
- జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ!

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట



హైదరాబాద్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్

మిగతా 12లో..

## అందరి ఆమోదంతోనే భూభారతి

- భూముల సమస్యలకు చెక్‌పెట్టేలా మార్పులు
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

సూర్యాపేట,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్ధంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు.

మిగతా 12లో..



## అఘోరీకి లింగ నిర్దారణ పరీక్షలు

### న్యాయమూర్తి ఆదేశాలు

సంగారెడ్డి,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే

మిగతా 12లో..

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

- ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



హైదరాబాద్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు- వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు- చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా

మిగతా 12లో..

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్



## బాధితులకు అండగా గులాబీ జెండా

### రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్

### కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

వరంగల్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు

మిగతా 12లో..

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

హైదరాబాద్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ

మిగతా 12లో..

# సంపాదకీయం

## నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస !

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోదం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్ధంల్లో ఓడిన పాకిస్థాన్ దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవలంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దుయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది ఈ పార్టీలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేధం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారిగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసహరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాలపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువులను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోని దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలుకుతూ పోతే వారికి బుద్ది రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ దానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదిరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కెనడాలో విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాబట్టి అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా బలగాలు వారికోసం గాలిస్తున్నాయి. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్తాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తున్న పాకిస్తానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు– కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్తాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పింటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం ఎన్నటికీ వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడిగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్తాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్తాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాల్లోనిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం , అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు– అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు–




ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పహల్గామ్ దాడిలో మరో భారత వైమానిక దళ సభ్యుడు కార్పోరల్ తేజ్ హైల్యాంగ్ (30) చనిపోయాడు. సెలవుల్లో భార్యతో కలిసి కాశ్మీర్‌లోని పహల్గామ్ వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో భార్యతో కలిసి విహరిస్తుండగా ఒక్కసారిగా ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో అరుణాచల్ ప్రదేశ్‌లోని జిరోల్‌లోని తాజాంగ్ గ్రామానికి తేజ్ హైల్యాంగ్ ప్రాణాలు వదిలారు. ప్రస్తుతం ఆయన శ్రీనగర్‌లోని భారత వైమానిక దళ స్థావరంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు సంతాపం తెలిపారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు– చెప్పారు. భార్యతో ఉండగా ఉగ్రవాదులు ప్రాణాలు తీయడం విచారకరమన్నారు. దేశం కోసం ధైర్యంగా, గౌరవంగా సేవ చేశారని గుర్తుచేశారు. ఈ మరణవార్త కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. దు:ఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. ఓదార్పు ఇవ్వాలని కోరారు.

పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు– సమాచారం. 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ–ఆర్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా కాదా అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

మొదటిపేజీ తరువాయి..

కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి



పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు–ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి. శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు– సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ–ఆర్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి.

## దిగొచ్చిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

రూ.98,700గా ఉంది. అటు– వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది. మంగళవారం నాటి మల్టీ కమోడిటీ– ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు– లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు– పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాల్లో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో అధికారులు, నేతు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

## కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు–న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

## ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్**

**81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు**

**93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా**

అమరావతి,ఏప్రిల్ 23 : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ– నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ అడ్మిషన్ నెంబర్ లేదా రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు విద్యార్థులు ఏదైనా ఏపీ ఆ÷–లనైన్ కేంద్రంలో రుసుం చెల్లించవచ్చని అధికారులు సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీ– కౌంటింగ్ కోసం రూ.200, జవాబు పత్రాల రీ–వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేరొన్నారు.

## కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

మొదటిపేజీ తరువాయి..

వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు– చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు– రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టు–ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు.



డీజీపీతోపాటు– భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు. తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్‌ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించు కుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడితో మాకు సంబంధం లేదని ప్రకటించింది. ఈ మేరకు పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రదాడిలో ప్రాణనష్టం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ అప్రమత్తమై సరిహద్దులకు యుద్ధ విమానాలను తరలిస్తోంది. సరిహద్దుల వెంట భారీగా సైన్యాన్ని మోహరిస్తున్న పాక్.. కాశ్మీర్ సరిహద్దుకు యుద్ధ విమానాలు తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎల్‌ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రయిక్స్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.


**THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE OF INQUIRY**

Change Report No.: **ACC/ HO/ 406/ 2025**
Filed by: **Pramod Suryakant Hatkar**
In the matter of: **"WORLD RENEWAL SPIRITUAL TRUST"**
**P.T.R. NO. E-3874 (BOM)**

To,
All concerned having interest: -

WHEREAS THE applicant of the above trust has filed a Change Report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- HO, Maharashtra State, Mumbai viz.

1) Whether this property is the property of the Trust? and could be registered in the name of the above Trust?

**DESCRIPTION OF PROPERTIES**

**Immovable Property:**

All that piece and parcel of open plot gifted by Mr. Aravind M. Kamath situated at Plot No. 1222, in Survey Nos. 215,216,217 & 218 admeasuring 200 sq.yards or 167.2 sq.mtrs. situated at Chowdarguda village, Narkuda, G.P. Shamshabad mandal, Ranga Reddy Dist., State Telangana.

Bounded on four sides as follows:
East: Plot No.1197 West: Layout Road
South: Plot No.1221 North: Plot No.1223

Estimated Value of the gifted property is Rs. 20,000- (Twenty Thousand only) on which Stamp duty and registration charges are paid.

This is to call upon you to submit your objection, if any, at the above office address within 30 days from the date of publication of this notice. If no objections are received within the stipulated time, then further inquiry would be completed and necessary orders will be passed.

Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai, Region Mumbai.

This **17th** day of the month of **April 2025.**

Seal

**Sd/-**
**(I/C) Superintendent - (J),**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్**



**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ప్రాణం విలువ తెలియని కిరాతక పంతకులు దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజలపై తుపాకీ తూటాలతో దాడి చేయడం నీతిమాలిన చర్య అని తీవ్రంగా ఖండించారు మానవత్వం ఉన్న వాళ్లెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని అన్నారు ఇలాంటి ఉగ్రమూకలను తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరు కోలుకోవాలని ఖానాపూర్ బిఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ఆకాంక్షించారు.

## తాండూర్ ఎంపీడీవోకి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** బిజెపి కౌన్సిల్ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం తాండూరు మండలంలోని అరులకే ఇవ్వాలని తాండూర్ మండల ఎంపీడీవో గారిని కోరడం జరిగింది అదేవిధంగా ఎవరైతే 15 గ్రామ పంచాయతీల నుండి దీనికి అరులయ్యారో వారి జాబితా కూడా ఇవ్వాలని రాతపూర్వకంగా వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఏముర్ల ప్రదీప్, బీజేవైఎం తాండూరు మండల అధ్యక్షుడు మామిడి విగ్నేష్, ప్రధాన కార్యదర్శులు అద్వాల సతీష్, అరికెల శంకర్, కొండు రవి పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన పోరిశెట్టి విజయలక్ష్మి



**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించిన పోరిశెట్టి విజయలక్ష్మి తాను మాట్లాడుతూ నాకు వచ్చిన ఈ అవకాశ తాన్ని విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే విధంగా మరియు విద్యారం గాన్ని అభివృద్ధి పదంగా నడిపించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

### భూభారతి చట్టం అమలుతో

## ప్రజల భూ సమస్యలు దూరం

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్23, (ప్రజాజ్యోతి) :** జిల్లా లోని తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూభారతి చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ప్రకారం గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామ స్థాయి అధికారులు కృషి చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్ చేసుకుని అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. భూ సమస్యలపై అనుభవజ్ఞులు ఉచిత న్యాయ సలహాలు కూడా లభిస్తాయన్నారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం గతంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియను తిరిగి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన చట్టం ప్రకారం భూకమతాలకు భూదార్ కార్డులు మంజూరు చేయబడతాయన్నారు. భూములు ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకొని భూభారతి చట్టం ప్రకారం సమస్యలను తీర్చుకోవాల న్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లింగమూర్తి, ఇంచార్జి ఎంపీడీవో నసీరుద్దీన్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పిఏసి ఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, ప్రజలు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షరా ఆయుధానికి చిన్నారుల తోడు



**వాంకిడి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ జన్మదిన వేడుకలను, చిన్నారులు, జర్నలిస్టులతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ఉద్యమ కెరటం రిపోర్టర్ విభూతి శివశంకర్, జాడి శీను, భీమ్ రావు, రోడ్డ శంకర్, చిన్నారులు చిట్టి, శ్రావణి, వసంత, కల్పనా, భార్గవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 332వ సారి అన్నదాన కార్యక్రమం

**దండె క్రిష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం**





**బెల్లంపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 332 వ సారి బుధవారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 332 వ సారి దాత కీ.శే. దండె క్రిష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, గౌరవ సలహాదారులు నిచ్చకోల రాజన్న, కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలో ప్రజా వాణి ఫిర్యాదుల స్వీకరణ

**- ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన - విద్యార్థులను సన్మానించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**










**నిర్మల్ బ్యూరో 23(ప్రజా జ్యోతి) :** మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ముధోల్, లోకేశ్వరం, కుబీర్, భైంసా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల సన్మానించారు.

భవిష్యత్తులోమరిన్ని ఉత్తమ ర్యాంకులతో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆశీర్వదించారు. ఇది ఇలా ఉండగా ప్రతి బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వాణి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు సమస్యలు పరిష్కారం ఏప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్, మల్లేష్, ఎస్ఐలు శంకర్, అశోక్, రవీందర్ పద్వాల్, గౌస్, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘు విర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు మానవత్వ విలువలు కలిగిన విద్యార్థులు

**- స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఆదర్శం - మెరిట్ విద్యార్థులకు సన్మానం - ఖానాపూర్ ఎస్ ఐ శ్రావణి**





**ఖానాపూర్ ప్రతినిధి 23 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు విద్యాతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, టీచర్లు కృషిచేయాలని ఖానాపూర్ ఎస్.ఐ. శ్రావణి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో 15 సీసీ తీర్మానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆదర్శనీయమని అన్నారు. బాల్య దశనుండే పిల్లలు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వెల్లడించారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లల, పాఠశాల భద్రతకోసం సి.సి.ల ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్లను అభినందిస్తున్నానని ప్రశంసించారు. అనంతరం ప్రతిభ చాటున విద్యార్థులను సన్మానించారు విద్యాతో పాటు విద్యార్థులకు తోటి మనుషులకుఆర్థిక సహాయం చేయడం మానవత్వం అన్నారు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ సెలవుల్లో ఇంటివద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలని, సాధ్యమైనంతవరకు సెల్ ఫోన్లకు పిల్లలను పడకుండా చూడాలన్నారు. అంతకు ముందు 6 నుండి 9 తరగతుల 11 సెక్షన్లలో మార్కులు ఎక్కువ సాధించిన 11 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్.ఐ. శాలువ కప్పి సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్ల సాయిప్రసాద్ ఆసుపత్రి ఖర్చుల కోసం విద్యార్థులు జమచేసిన 11వేల రూపాయలను విద్యార్థుల తరపున ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఆమె అభినందించారు. తర్వాత సి.సి. కెమెరాల పనితీరును 4 గురు కమిటీ టీచర్లకు ఎస్సై వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, దీప్తి, సయ్యద్ ఫరాజ్ అహ్మద్, కిషన్ ప్రసాద్, విజయ్, షఫీ, రవి, చందన, లక్ష్మణ్ రావు, పుప్పాల స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం

**- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- కలెక్టర్ రాజర్షిషాని శాలువాతో సత్కరించిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ వ్యవస్థను బంగాళాఖాతంలో కలిపేస్తామని,ఆనాడు మాటిచ్చి నేడు ఆ మాటను నిలబెట్టుకొని రైతులకు అండగా నిలుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోగల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బడా బాబుల అవినీతికి అస్త్రంగా మారినా ధరిని పోర్టులను నేడు ప్రజా ప్రభుత్వం రద్దు చేసి భూభారతి చట్టాన్ని రూపొందించి రైతులకు మేలు చేకూరేలా చర్యలు చేపడుతోందని అన్నారు.ప్రతి ఒక్క సామాన్య వ్యక్తి భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా మండల స్థాయిలోనే పరిష్కరించబడతాయని తెలిపారు. అనంతరం ఇటీవల జిల్లా కలెక్టర్ రాజర్షిషా గారు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు పొందిన సందర్భంగా కలెక్టర్ గారిని ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసినందుకుగాను అవార్డు వరించిందని అన్నారు.జిల్లాకు ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తదనంతరం మార్క్ పెడ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్న కొనుగులు కేంద్రాలన్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్,జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి, ఎంఆర్ఓ ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## 28 నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు

**- 27వ తేదీన విద్యార్థులు హాల్ టికెట్లు తీసుకోవాలి**

**- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల 1,2,3,4,5,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 28వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ముందుగా ఈనెల 21 నుంచి పరీక్షలు నిర్వహించ తలపెట్టిన యూనివర్సిటీ అనివార్య కారణాలకు వాయిదా వేసి.. ప్రస్తుతం 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాల్ టికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోజు తప్పకుండా కళాశాలకు వచ్చి హాల్ టికెట్లు తీసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల కోఆర్డినేటర్ రఫిక్ మహమ్మద్ పిలుపునిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని, పరీక్షలు బాగా రాయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## పేకాట స్థావరంపై దాడి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా సమీపంలో నిర్మానుష్య ప్రదేశంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేయడం జరిగింది. పేకాట ఆడుతున్న 9మందిని పట్టుకోని వారివద్ద నుండి రూ.3470/-నగదు 5 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన పందిరి అశ్విత అనే 17 సంవత్సరాల ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకొని మృతి చెందింది. మృతురాలు పట్టణంలోని వాగేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. నిన్న విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో మృతురాలు ఇంగ్లీషు ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ అయినందున మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తండ్రి పందిరి భూమయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ ఐ జి. సురేష్ తెలిపారు.

## వేసవిలో డబుల్ బెడ్ రూమ్

**- కాలనీ తాగునీటి సమస్య పరిష్కారం**

**- బోరు ప్రారంభించి నీటిని తాగిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**





**నిర్మల్ ఖానాపూర్ బ్యూరో ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వేసవి త్రాగునీటి సమస్యను స్థానిక ఎమ్మెల్యే వెడమ బొచ్చు పటేల్ తీర్చేశారు గతంలో కాలనీవాసుల వినతి మేరకు రెండు బోర్ బావులను వేయించి బుధవారం మధ్యాహ్నం ప్రారంభించి అవే బోర్ నీటిని ఎమ్మెల్యే త్రాగారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలు నివసిస్తున్న డబల్ బెడ్ రూమ్ కాలనీలో శాశ్వతంగా నీటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎలాంటి సమస్యలు ఉన్న తమకి దృష్టికి తెచ్చినట్లయితే తక్షణమే పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజి మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూసఫ్ ఖాన్ జహీర్ ఖాన్ తోట సత్యం కావలి సంతోష్ మండల పార్టీ అధ్యక్షులు ధనికని దయానంద్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ నయీమ్ మైస శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ తదితరులు పాల్గొన్నారు

## నేడుభూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**- కొత్త భూభారతి ఆర్ ఓ ఆర్ యాక్ట్ 20 25 భూమి హక్కుల భద్రత. భూ సమస్యల పరిష్కారం**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23 :** సమస్త బజార్ హత్నూర్ మండల రైతు/గ్రామ పటేల్/ ప్రజా ప్రతినిధులు/ వివిధ రైతు కూలి, విద్యార్థి సంఘాలు, వివిధ కుల సంఘ ప్రతినిధులు మరియ ప్రింట్ అలాగే ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు లందరికీ తెలియ జేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ బదులుగా కొత్త భూ భారతి ఆర్ ఓ ఆర్ యాక్ట్ 2025 భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం మరియు రైతు మేలు కోసం ప్రవేశ పెట్టడం జరిగిందీ అట్టి చట్టంపై సమస్త ప్రజలకు ముఖ్యంగా రైతులకు అవగాన కల్పించుటకు నిర్ణయించినారు. అందులో భాగంగా తేదీ 24.04.2025 రోజున ఉదయం 9.00 గంటకు, జిల్లా పరిషత్ పాఠశాలలో బజార్ హత్నూరు, యందు రైతు అవగహన సదస్సు, మండల్ తహసీల్దార్ బజార్ హత్నూరు ఆధ్వర్యంలో జరుగును,ఇట్టి సదస్సులో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి వివరించడం జరుగుతుంది. కావున సమస్త వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు కూలీలు, వివిధ కుల సంఘాల సభ్యులు , విద్యార్థి సంఘాలు మరియు మేధావులు మరియు మీడియా మిత్రులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి తెలుసుకోవాలని కోరడమైనది. ముఖ్యంగా ధరణి లో సమస్యలు పరిష్కారం కాని రైతులు ఇట్టి చట్టంను ఉపయోగించుకోవాలని కోర నైనది. అలాగే భూ సమస్యలు ఏవైనా ఉంటే రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతుంది. అని మండల్ తాసిల్దార్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్ ( టౌన్ ) ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి ముఖ్యమంత్రి సహాయానిది పేదప్రజలకు వరం అని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం బిజినపల్లి మండలానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేససారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉ ంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏమైన సమస్య వచ్చినా, మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉ పయుక్తంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు పూర్తి అవగాహన కల్గి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి బిజినపల్లి మండల కేంద్రంలో %ూూజూ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు.సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని,రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,కార్యకర్తలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్,ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు లో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన విజయ తెలంగాణ డెయిరి పార్లర్ ను ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు సునేంద్ర,నిజాం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సయ్యద్ సదరుద్దీన్ షా ఉర్సు ఉత్సవాలు

– ఘనంగా గందోత్సవం – అ లరించిన ఆధ్యాత్మిక ఖవ్వాలి

– ఫాతీహా ఖాని, అన్నదానం – దీపారాధన, అన్నదానం




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూలు రోడ్డునగల"హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే" ఉర్సు ఉత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా నిర్వహించారు.దర్గా ముతవల్లి "షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాద్రి" ఆధ్వర్యంలో నిర్వహించిన గంధోత్సవంలో హైదరాబాద్ దర్గా హజ్రత్ సయ్యద్ సుల్తాన్ అలీషా సాహెబ్ మనవలు ఆధ్యాత్మిక గురువు "సయ్యద్ నయీమ్ హుసేని సాహెబ్"(నయీమ్ బాబా)గందోత్సవానికి హాజరై దర్గాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అత్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.పట్టణం లోని మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరింది. హజరత్ సయ్యద్ సదరుద్దీన్ షా రహమతుల్లా అలై దర్గాకు వచ్చిన వందలాది మంది భక్తుల ఆధ్యాత్మిక ప్రవచనాలు మధ్య గాదోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధం అనంతరం దర్గాలో పూలు,చాదర్ల సమర్పణ,ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి,ఆధ్యాత్మిక కార్యక్రమాలు దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తి ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.భక్తులకోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వంద లాదిమంది భక్తులు పాల్గొన్నారు.బుధ వారం దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం),ధార్మిక,అత్యాత్మిక, అన్నదాన కార్ర్యమాలు దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి భక్తి ప్రవచనాల మధ్య ప్రత్యేక ప్రార్థనలు,ఖతముల్ ఖురాన్ అనంతరం మూడు రోజులపాటు నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు ముగిసాయి.

## వెంకటేశ్వర్ స్వామి ఆలయంలో న్యాయమూర్తి దంపతుల ప్రత్యేక పూజలు




నాగర్ కర్నూల్ ఏప్రిల్ 23ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయములో బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ దంపతులు శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు, తదుపరి శ్రీవారికి,అమ్మవార్లకు పూజలు చేసారు.అనంతరం ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు ఆశీర్వచనములు,స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించారు.దేవాలయం కమిటీ అధ్యక్షుడు మలిశెట్టి నరసింహ,ఆకారపు ఓంకార్,వి.కృష్ణమా చారి,బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రవికాంత్ రావు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి దంపతులను షాలువతో సత్కరించారు.

## ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి

– లాభదాయకమైన యూనిట్ల ఏర్పాటుకు చర్యలు

– ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహకారం అందించాలి

– జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలోని సమావేశ భవనంలో బుధవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ,విచారణ టీముల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ దేవ సహాయం,ఎల్.డి.ఎమ్,డిఆర్డీఏ,ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు,ఎంపిడివోలు, బ్యాంకర్లు,ఏపీఎం లతో,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లావ్యాప్తంగా 42,335, దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ,ఒక లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ,2 లక్షల వరకు 80% సబ్సిడీ,4 లక్షల వరకు 70% సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్ల లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని,లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పొరపాట్లకు తావులేకుండా జరగాలన్నారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ,మండల ప్రత్యేక అధికారి,వివిధ బ్యాంకు ల మేనేజర్లు,ఎస్సి, ఎస్టీ, బిసి,మైనార్టీ,ఈబిసి అధికారులు,డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని,తుది జాబితా కార్పోరేషన్లకు పంపనున్నట్లు తెలిపారు.యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఆఫ్ లైన్,ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించ కుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి చట్టం రూపొందించారు: జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ




గద్వాల ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని,రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ తెలిపారు.బుధవారం కే.టీ దొడ్డి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించ దన్నారు.ఎంతోమంది మేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు.భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని, గతంలో జరిగిన కొన్ని చట్టాలు,సర్వేలు,పాస్‌బుక్‌లు,ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి,అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉ ండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని,దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు.భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం,మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూ భారతి చట్టం మొదట రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్‌గా అమలవుతుందని,తరువాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో నిర్వహించి, అవసరమైతే మార్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,కేటీ దొడ్డి తాసిల్దార్ హరి కృష్ణ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

– ఆర్పీల కోసం ఉపాధ్యాయుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

– డిఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాల్లోని ప్రాథమిక,ఉ న్నత పాఠశాలల స్థాయిలో మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్స న్స్(ఆర్పీ)గా పనిచేయుటకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24వ తేదీలోపు డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని.మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక కమిటీ రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తుందని జిల్లా లోని 20 మండలాల్లో ప్రాథమిక,ఉన్నత పాఠశాల స్థాయిలో మండల,జిల్లాస్థాయిలో రిసోర్స్ పర్సన్ ్లుగా పని చేసేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు.ఉ పాధ్యాయుల శిక్షణకు అవసరమైన ఆర్పీలుగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలుగురు,ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నలుగురు,36 మంది తెలుగు మీడియం ఉన్నత స్థాయి (జిల్లా)కి,10 మంది ఉన్నత స్థాయి ఉర్దూ మీడియం,ప్రాథమిక స్థాయి(మండలం)కి160 మంది,ప్రాథమిక (జిల్లా) 10 మంది, నలుగురు ఉర్దూ మీడియం కు మొత్తం 228 మంది ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు రిస్పర్స్ పర్సన్లుగా అవసరం కానున్నారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.రిసోర్స్ పర్సన్ల ఎంపిక తర్వాత మే నెలలో ఆ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని ఈ నెల 30 వరకు మండల,జిల్లా పరిధిలో రిసోర్స్ పర్సన్ల పక్రియ పూర్తి చేసి ఎస్సీఈఆర్టీకి జాబితా పంపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

## భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం






నర్వ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :- తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై నేడు నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల ప్రజలకు రైతులకు మధ్యాహ్నము రెండు గంటలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ తెలిపారు. ఇట్టి అవగాహన సదస్సుకు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ హాజరవు తున్నారు అన్నారు. కాబట్టి మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు, మహిళ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాల సభ్యులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొనాలన్నారు.

## బడికి బై బై! పుస్తకాలకు విరామం

– నేటి నుండి పాఠశాలలకు సెలవులు

– ఆనందోత్సవంలో విద్యార్థులు

– జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం

– సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు: ఎంఈఓ




నర్వ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :-ఇన్నాళ్లు పుస్తకాలతోపహీుస్తీ పట్టిన విద్యార్థులు బడికి బై బై పలికారు.పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రభుత్వం బుధవారం నుంచి వేసవి సెలవులను ప్రకటించింది. దీంతో 2023-24 విద్యా సంవత్సరం నేటితోముగిసింది. ఎప్రిల్ 24 నుండి జూన్ నెల 11 వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించగా జూన్ 12 నుంచి పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి.ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు దాదాపు 50 రోజుల పాటు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించింది.అన్ని రకాల మేనేజ్‌మెంట్ల పరిధిలోని స్కూళ్లకు నేటి నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సెలవుల అనంతరం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి తెరచుకోనున్నాయి.సంవత్సరం నుండి ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు సెలవులు ప్రకటించడంతోహాఒక్కసారిగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.విద్యా శాఖ ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలలో ఏ యాజమాన్య మైన వేసవి సెలవులలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎం ఈ ఓ రామకృష్ణ తెలిపారు.

**విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ..**

ఒకటో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు వార్షికపహోరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈహాపరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులకు నర్వ మండల కేంద్రంలోని పాఠశాలలతో పాటు ఆయా గ్రామాల ప్రాథమిక,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రోగ్రెస్ రికార్డులను బుధవారం అందజేశారు.ఈ ప్రోగ్రెస్ కార్డు లో పాఠశాల ప్రారంభం తేదీ నుండి ముగింపు వరకు పని దినాలు, విద్యార్థులు, విద్యార్థులకు సంబంధించిన మార్పులు వివరాలు ఉ ంటాయి.విద్యార్థుల సామర్థ్యాలను బట్టి గ్రేడ్లను ఉపాధ్యాయుల నిర్ణయించి తల్లిదండ్రుల కు పంపడం జరుగుతుంది. విద్యార్థులు ఎవరు కూడా ఎండలో బయటకు రాకుండా ఇళ్లలోనే ఉండి పై చదువుల కొరకు దృష్టి పెట్టాలన్నారు.

## రైతుల భవిష్యత్‌కు భూ భారతి చట్టం దిక్సూచి: గజ్జెల రమేష్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టం రైతుల కోసం ఒక చారిత్రాత్మక అడుగు అని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్ తెలిపారు. ఈ చట్టం ద్వారా రైతులు తమ భూములపై సంపూర్ణ హక్కును పొందే అవకాశం కలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. భూమిపై ఖచ్చితమైన హక్కులు, భద్రత, పారదర్శకత కల్పించడం భూభారతి ముఖ్య ఉద్దేశ్యం. ఇది రైతులకు కేవలం భూమి రికార్డుల పరిరక్షణ మాత్రమే కాదు, వారి ఆర్థిక స్థిరత్వానికి మూలస్తంభం కూడా అవుతోంది అని రమేష్ తెలిపారు.రైతులు భూమిపై ఆధారంగా రుణాలు పొందడం, భూ వివాదాల పరిష్కారం వేగవంతం కావడం, భూముల ప్రామాణికత పెరగడం వంటి అంశాలు ఈ చట్టం ద్వారా సాధ్యమవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ప్రతి రైతుకు ఈ చట్టం ప్రయోజనాలు చేరేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, భవిష్యత్ తరాలకు భద్రమైన భూమిని అందించాలనే దృష్టితో భూ భారతి వంటి చట్టాలను ముందుకు తీసుకురావడం అవసరమని గజ్జెల రమేష్ పేర్కొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- తీగల దయాకర్



దేవరుప్పుల ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి) : దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ నేతలు బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. ఏప్రిల్ 27న ఎలుకతుర్తిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, నాయకులు గండి పెల్లి యకన్న, కృష్ణమూర్తి, యువజన నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులున్నారు.

## నాడు ఐపీస్ - నేడు 'ఐఏఎస్



రాయపర్తి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామానికి ప్రాంతానికి చెందిన వ్యవసాయ ఏరువాక ప్రోగ్రాం శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి–లక్ష్మిల తనయుడు రావుల జయసింహా రెడ్డి ఐఏఎస్ పట్టుదల తో చదివి మొదటి ప్రయత్నంలో సివిల్స్ లో ఐపీఎస్ గా ఎంపికై తాను ఐఏఎస్ కావాలనే లక్ష్యం తో మరల సివిల్స్ పరీక్షలు వ్రాసి ఐఏఎస్ గా ఎంపికై తన కలను సాకారం చేసుకున్నాడు. ఉమా రెడ్డి స్వంత గ్రామమైన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జయసింహా రెడ్డి యొక్క బంధువులు అయినా తాత, అమ్మమ్మ లు పెల్లాపు రవీందర్ రెడ్డి, శ్రీలత లు సంతోషం వ్యక్తం చేశారు. జయసింహారెడ్డి ఐపీఎస్ గా ఎంపిక కావడం పట్ల రాయపర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు నీటి సమస్య

- ఇక ప్రజల సమస్య ఎవరికి చెప్పుకోవాలి
- మిషన్ భగీరథ సార్లు కొంచెం నీళ్ళు ఇప్పించండి



వర్ధన్నపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) : వర్ధన్నపేట మండలం ఐసిడిఎస్ కార్యాలయం, ఆగ్రోమాపక కార్యాలయం, వ్యవసాయ అధికారి ఏడిఏ కార్యాలయం, ఎస్‌టిఓ ఆఫీస్, మండల సమైక్య ఆఫీస్, మండల పరిషత్ ఆఫీస్ చుట్టుపక్కల ఆఫీసులలో వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఆరోపించారు. ఐసిడిఎస్ ఆఫీసులో పనిచేస్తున్న స్వీపర్ బకెట్లతో ఆఫీసులకు నీళ్లు మోస్తున్నాడు. ఎండాకాలం వచ్చిందంటే ప్రభుత్వ ఆఫీసులలో నీళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి చుక్క నీరు దొరకక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. బాత్రూం, టాయిలెట్స్ రూములలో కనీస వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నామ న్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ప్రభుత్వ కార్యాలయాలకు పైప్లైన్ వేసి వాటర్ సప్లై అందించి ప్రభుత్వ వాటర్ సమస్యను తీర్చాలని కార్యాలయ అధికారులు కోరారు. మున్సిపల్ కమిషనర్కు వివరణ అడగగా.. వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు మీరు కనీస వాటర్ సౌకర్యం కల్పించాలని అని, ప్రజా జ్యోతి పత్రిక విలేకరి కమిషనర్ను అడగగా మా ఆఫీస్ పరిస్థితి అంతకంటే దయనీయంగా ఉంది. వాటర్ రాక సంపు నుండి వాడుకుంటున్నాము. వాటర్ సమస్య తో ఇబ్బంది పడుతున్నాము అని అన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ చెనమల పుష్ప – నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టిన ఆడబిడ్డ చెనమాల పుష్ప – నర్సయ్య దంపతులకు బట్టలు పెట్టి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పేదలు సన్నబియ్యం తినాలనే లక్షంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయహస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.

**పేదవాని ఇంట్లో భోజనం చేయడం మాకెంతో ఆనందం :** దళిత బిడ్డ చెనమాల పుష్ప – నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే తో పాటు అధికారులు మాలాంటి పేద వాళ్ళ ఇంట్లో భోజనం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అల్లూరి కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్య నింపిన పోరుయాత్ర





**భీమదేవరపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :** డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా మూడో రోజు మల్లారం, రుసూల్ పల్లి, ధర్మారం, చంటయ్య పల్లి, కొత్తకొండ గ్రామాలలో, కొత్తకొండ శ్రీ వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళల చైతన్య ర్యాలీలు నిర్వహించారు. బుధవారం ఉదయం 6 గంటలకు వీరభద్ర వాకర్స్ కొత్తకొండ గ్రామంలో ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ యాత్రలో ఏపీఎం దేవానందం మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడవలసినదిగా మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇల్లు అభివృద్ధికి గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకనాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి చదువుకునే విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగాలు చేసుకొనేటువంటి యువత వరకు విస్తరించి బానిసలుగా మార్చి తల్లిదండ్రులకు ఇటు సమాజానికి విధ్వంసకర శక్తులుగా తయారుచేస్తున్నది. కడుపునిండా కనిపెంచిన తల్లిదండ్రులు, పిల్లలకు జ్ఞాన బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు నిత్యం వారిని పరిశీలిస్తూ జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. పోలీసులతో పాటు సమాజంలోని

### వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీఎమ్ దేవానందం

అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గాజుల సతీష్, పిడిశెట్టి కనకయ్య, కొండ్ర రాజమౌళి , అనంతుల సత్యనారాయణ, గుంటి సదానందం, యాటపోలు శ్రీనివాస్, కొక్కరకొండ రాజు,మారెడ్డి తిరుపతిరెడ్డి, సదానందం, రాజు, పూదరి రవీందర్ , మాడిశెట్టి కుమారస్వామి, కంకల సురేష్ , దూడల కనకయ్య, కంచరి వెంకటేశ్వర్లు ,కవ్వ లక్ష్మారెడ్డి,ద్యాగల సారయ్య,చెప్యాల ప్రకాష్,ఏదులాపురం తిరుపతి, గాండ్ల పద్మ,కోడూరి శ్రీదేవి,జయక్క, ఉప్పుల కుమారస్వామి, రేణుకుంట్ల భిక్షపతి,సీసీ సదానందం,షబానా,హైమవతి,వేముల జగదీష్, ఎర్రకార్తిక్,మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి,పోషంపల్లి రాజిరెడ్డి,గుండ తిరుపతి, ఒద్దుల సంపత్, నాగిళ్ళ చందర్, నాగిళ్ల సారయ్య, పాతపెల్లి సంపత్,చింత రాజు,బొక్క దావీదు,కొంకట మంజుల ,బొక్క పద్మ,పరశురామ్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత చదువులు చదివి

# ములుగు జిల్లాకు మంచి పేరు తేవాలి

- చదువుతో పాటు సేవా భావం కలిగి ఉండాలి.
- సేవాభావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు
- ప్రతి ఒక్కరూ మంచితనం నేర్చుకోవాలి
- ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం
- హాజరైన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవచేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ పరీక్షా ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని ములుగు జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు మొదటిస్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యంకాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కాఉనీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని,తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని,హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపాలని సూచించారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని,ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలపడానికి కలెక్టర్,విద్యా శాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయం అని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతోపాటు సన్మాన కార్యక్రమాన్ని,పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి చంద్రకళ, ఆయా కళాశాలల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని

# గర్భిణీలు, బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ శ్రీనివాస్

**రాయపర్తి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి :** మాతా శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న (పౌష్టికాహారం)పోషకాహారాలను గర్భవతులు, బాలింతలు పిల్లలు కిషోర బాలికలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యపరమైన జీవితాన్ని పెంపొందించుకోవాలని రాయపర్తి మండలం తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపర్తి మండలంలోని గ్రామాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమములో భాగంగా పోషణ జాతరను రాయపర్తి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలలో పేదల ఆరోగ్యం కోసం గర్భిణీ బాలింతలు ,కిశోర బాలికలు 0 సున్నా నుండి 06 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తున్నదని ఇదే కాకుండా పాలు ,గుడ్లు ఆకుకూరలు అందించి ఆరోగ్యప్రదమైన సమాజము కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నందున పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యపరంగా ఉండాలని కోరారు. పిల్లలను అందత్వ నివారణ, రక్తహీనత లాంటి వ్యాధుల కోసం సరియైన పోషకాహారాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత నివారణకు పౌష్టికఆహారం తీసుకోవాలని ఏపీఎం కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏపిఎం కిరణ్ కుమార్ సిడిపిఓ డెబోరా సూపర్వైజర్ విజయలక్ష్మి, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడి కార్యకర్తలు తల్లులు గర్భవతులు ఆరు సంవత్స రాలలోపు బాలలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాలలో ఘనంగా ప్రేరణ -2025

స్టేట్ లెవెల్ ఎంబీఏ స్టూడెంట్స్ మీట్




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** నగరంలోని బొల్లికుంట వాగ్దేవి విద్యాసంస్థలో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో బుధవారం స్టేట్ లెవెల్ ఎంబీఏ స్టూడెంట్ మీట్ (ప్రేరణ -2025) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు ప్రేరణ 2025ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ డీన్ సిడిసి ప్రొఫెసర్ పి వరలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ విగ్నేష్ (అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ఎఫ్ అండ్ ఎ సైట్ లీడ్, వరంగల్ జెన్పాక్ట్) మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు దాని ప్రాముఖ్యత గురించి వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ ఎస్ఎస్వీఎన్ శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా అనేక రకాలైన నైపుణ్యతలను అభివృద్ధి చేసుకొని సంఘానికి ఉపయోగపడేవారుగా ఉంటారని తెలిపారు. కార్యక్ర మంలో వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ వాణి దేవి మరియు ఎంబీఏ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి ఇంద్రసేనారెడ్డి మరియు హెచ్ఓడి డాక్టర్ వై భాస్కరరావు మరియు డాక్టర్ పి శివశంకర్ పాల్గొన్నారు. ప్రేరణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ బి ఐ బ్యాంక్ వరంగల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గంశ్యాం సోలంకి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంబీఏ విద్యా విశిష్టతను ఉద్దేశిస్తూ ప్రసంగించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల మాట్లాడుతూ పాఠ్య ప్రణాళికలను అనుసరిస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తూ విద్యార్థులు మేనేజ్మెంట్ రంగంలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వై భాస్కరరావు అధ్యక్షత వహించగా, వాగ్దేవి కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కే ప్రకాష్, డాక్టర్ ముస్తాక్ అహ్మద్ మరియు వైస్ ప్రిన్సిపల్ టి తిరుపతిరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ ఆర్, డిష్ క్విజ్, యంగ్ మేనేజర్ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ ప్రేరణ 2025 కన్వీనర్గా డాక్టర్ ఎం స్రవంతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం మురళి, డాక్టర్ జి. సరోజ, డా.ఎం సరిత, డా. సి.హెచ్ భార్గవి, డా.పి.దీప్తి, డా. కే రాధిక, డా. కే వేణు, జి ముక్తేశ్వర్, డా. దీప శ్రీ, రజిత మరియు వివిధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంటలకు రక్షణగా గ్రామ సింహాలు

- శునకాలతో పహార కాస్తున్న రైతులు
- కోతుల సమస్య పరిష్కరించాలని రైతుల విన్నపం



**వర్ధన్నపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ఇల్లంద , కట్ర్యాల గ్రామంలో కోతుల బెడద రైతుల పాలిట శాపంగా మారింది. కోతుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామ శివారులోని డీ ఫ్లోరైడ్ వాటర్ ప్రాజెక్టు నిర్వహణలో లేకపోవడంతో పడాకు బడి కోతులకు ఆవాసంగా మారింది. దీంతో కోతులు అక్కడే బసచేస్తూ చుట్టుపక్కల ఉన్న మామిడి, మొక్కజొన్న, కూరగాయలు పంట చేల మీద పడి ధ్వంసం చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు స్థానిక రైతులు కుక్కలతో పహారకాస్తు రోజంతా పంట పొలాల వద్ద ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలుమార్లు కోతులు తమపై దాడికి దిగుతూ గాయపరుస్తున్నాయని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న కోతుల సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు...

## మోడల్ కాలేజ్ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు సన్మానం





**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** అమీనాబాద్ మోడల్ కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను. ప్రత్యేకంగా కళాశాలకు ఆహ్వానించి శాలువాలతో తల్లిదండ్రులను మెడల్స్ తో విద్యార్థులను సత్కరించి ఇంకా రాబోయే రోజులలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉత్తమ స్థితికి చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ జ్యోతి తల్లిదండ్రులను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెండ్యాల అక్షయ (గ్రామం గురిజాల) బైపిసి సెకండియర్ సంబంధించిన విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 970 మార్కులు సాధించింది, మంచిక లక్ష్మీ ప్రసన్న 861 అదేవిధంగా ఎంపీసీ సెకండ్ ఇయర్ సంబంధించిన వేమునూరి కీర్తన (జల్లి గ్రామం) 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించింది , బొల్లోజు రిషిత(తిమారాయిని పహాడ్)927 సిఈసి సెకండియర్ విద్యార్థిని కొంకాల సౌమ్య ( జల్లి గ్రామం) 837 మార్కులు, బాదావత్ మమత(సాదిరెడ్డిపల్లి) 699 ఎంపీసీ ఫస్ట్ ఇయర్ గంధం హాసిని452/470 (జల్లి గ్రామం) యుద్ధమారి అంజని బైపిసి ఫస్టియర్ 412/440 జన్ను పూజిత ఫస్ట్ ఇయర్ 399/500 అదేవిధంగా పాఠశాల చివరి పని దినం సందర్భంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వారి ప్రగతి నివేదికలను అందజేయడం జరిగింది అదేవిధంగా వేసేవి సెలవులలో విద్యార్థులు ఏ రకంగా కొంత సమయాన్ని చదువుకు ఎలా కేటాయించాలి అనే విషయాన్ని ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా విచ్చేసిన తల్లిదండ్రులకు ఆటల పోటీలు కూడా నిర్వహించి బహుమతులను ప్రిన్సిపాల్ అందజేయడం జరిగింది. పాఠశాలలో ప్రిన్సిపల్ మరియు తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంగ్వేజ్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ టీచర్స్ రాము, మీనా కుమారి సూరిబాబు యాకయ్య నల్లతీగల, మౌలాల్, సాయి బాబు మంజుల, శంకర్ నాయక్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పహల్గహమ్‌లో జరిగిన ఉగ్ర వాద దాడిని ఖండించిన మాజీ సైనికుడు నన్నెబొయిన రమేష్ యాదవ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి) :** జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిని మాజీ సైనికుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ ఖండించారు.. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్య భారత ప్రజల సమైక్యతను దెబ్బ తీయలేవని ఆయన అన్నారు.. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాద సంస్థల పైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ సైనికుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## జిమ్ కోచ్‌లకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు, ఎస్పీ రూపేష్ పర్యవేక్షణలో బుధవారం నగరంలోని ములుగు రోడ్డులో గల వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్లో జిమ్ కోచ్ లకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వరంగల్, హన్మకొండ పట్టణ పరిధిలోని జిమ్ ఓనర్స్ మరియు కోచ్‌లకు మాదకద్రవ్యాలు మరియు సింథటిక్ ఇంజెక్షన్స్, స్టెరాయిడ్స్ కు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ పీఎస్ డిఎస్పి సైదులు మాట్లాడుతూ ఎవరైనా స్టెరాయిడ్స్ ఉపయోగిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిమ్‌ల రికార్డుల నిర్వహణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల కొనుగోలు, అమ్మకం, రవాణా, వాడకంపై మరియు స్టెరాయిడ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఈ సదస్సులో వివరించారు. కస్టమర్ల ఫోన్ నంబర్లు, ఆధార్ కార్డుల సేకరణ, జిమ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని, అందులో భాగంగానే నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు నార్కోటిక్స్ బ్యూరో కఠిన చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. దీనిని నిరోధించడం ప్రతీ పౌరుడి బాధ్యత. మన రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరు కలసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి మరియు డ్రగ్స్ కి సంభందించిన అమ్మకాలు, కొనుగోలు, త్రాగే వారి వివరాలు తెలిసినచో, టోల్ ఫ్రీ నంబర్: 1908, టీజీ ఏ ఎన్ బి కంట్రోల్ రూమ్ నంబర్: 8712671111 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని అన్నారు. ఈ సమావేశంలో నార్కోటిక్ పీఎస్ డీఎస్పీ కె. సైదులు, ఇన్స్పెక్టర్ బి రవిందర్ గారు, మట్టేవాడ ఇన్స్పెక్టర్ టి గోపి, నార్కోటిక్ పీఎస్ ఎస్సై రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్లాస్ టాపర్లు గా నిలిచిన మదీనా స్కూల్ విద్యార్థులు

### అభినందించిన ప్రిన్సిపాల్

భువనగిరి,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని మదీనా స్కూల్ కు చెందిన రిదా,మరియం,మొఖ్తార్ అహ్మద్ లు క్లాస్ ఫస్ట్ రావడంతో మెడల్ తో పాటు అప్రిసియేషన్ సర్టిఫికెట్ను అందజేసి,



శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ తరగతి లో రిదా మరియం మొదటి తరగతి లో,మొఖ్తార్ అహ్మద్ లో మంచి ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించారని అన్నారు.అదే విధంగా క్రమశిక్షణకు మారుపేరైన మదీనా స్కూల్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల పేరు మరియు పాఠశాల పైన నిలబెట్టాలని కోరారు.

## శ్రీ సత్యసాయి భజన మండలి సేవాకార్యక్రమాలు అభినందనీయం:డి భారతి

ఏప్రిల్ 23 నార్కట్ పల్లి (ప్రజా జ్యోతి) శ్రీ సత్యసాయిబాబా 100వ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఆరాధన దినోత్సవం సందర్భంగా బుధవారం నార్కట్ పల్లి బిసి కాలనీ లోని ప్రాథమిక పాఠశాల లో



సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము విద్యార్థులకు చిట్యాల సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పులిహోర,బిస్కెట్ పాకెట్ లు,మిఠాయిలు,చెప్పులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యసాయి బాబా పరులకు ఇతోధికంగా సేవ చేయాలని సూచించారని అయన కూడా ఎన్నో సేవాకార్యక్రమాలను చేపట్టారన్నారు. సత్యసాయి ని స్మరించుకుంటూ భజన మండలి సభ్యులు చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి భారతి అన్నారు.ఈ కార్యక్రమం లో మేడిశెట్టి ఝాన్సీ,చందా నాగలక్ష్మి,జ్యోతి,పద్మజ,జయ స్పందన,జనమ్మ,ధనమ్మ,పద్మ,చక్రమ్మ, వేణుమాధవ్,భాను,విజయలక్ష్మి,జయ,స్వప్న,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) ఆత్మకూరు మండలం ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గట్టు నరసింహ అధ్యక్షులుగా కదిరే దశరథ ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల విజయ్ ఉపాధ్యక్షులు గడ్డం వీరస్వామి సహాయ కార్యదర్శి ఎండి షానూర్ కోశాధికారిగా మల్లెల నరేష్ సభ్యులుగా ఉరుకుప్పల క్రిష్టియ శివ మల్లేష్ నరేష్ పంజాల కాశీనాథ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నజీర్ ఖాన్ కి దక్కిన అరుదైన గౌరవం

### నజీర్ ఖాన్ కి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ ప్రధానం చేసిన డాక్టర్ ఆకుల రమేష్
### ఈ అవార్డ్ రావడంతో నాకు మరింత బాధ్యత పెరిగింది: నజీర్ ఖాన్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణ కేంద్రానికి చెందిన నజీర్ ఖాన్ కి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ ని ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ,స్ఫూర్తి




ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్,పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో,ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్ టి ఆర్ ఆడిటోరియం నాంపల్లి లో డాక్టర్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ను వాటికి సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ ని అందజేశారు అని అన్నారు.ఈ సందర్భంగా నజీర్ ఖాన్ మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడంతో నాకు ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగిందని అన్నారు.నేను చేస్తున్న సామాజిక సేవలు,మీడియా సేవలను గుర్తించి నాకు అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కి ధన్యవాదములు తెలిపారు.అవార్డ్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# భూ భారతి చట్టంతో రైతులకి బహుళ ప్రయోజనాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మఠంపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: రైతులకి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూ భారతి చట్టం రూపొదించారాని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి,మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు మైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న





లాల్ పవార్ అన్నారు.బుధవారం మఠంపల్లి మండలం విఆర్ఎల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం -2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన,న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు.ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను జరుగుతుంది అని అన్నారు.భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు(వికేంద్రీకరణ)చేయడం జరుగుతుందన్నారు.గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారం అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు.నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం చేస్తుందన్నారు.తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు.అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతర గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు.సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం -2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు,తహసీల్దార్ మంగా,ఎంపిడిఓ జగదీష్,డిటి బాలరాజు, పి ఎ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ బాబు నాయక్,స్థానిక డిప్యూటీ తాసిల్దారులు,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే వేముల వీరేశం

### రైతులకు మేలైన చట్టం భూభారతి
### ధరణిలో లేని వెసులుబాట్లు భూభారతిలో ఉన్నాయి జిల్లా: కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏప్రిల్ 23 కేతపల్లి (ప్రజా జ్యోతి): భూభారతి తో రైతులకు భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.





భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కేతపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలని ఉద్దేశంతో ధరణిని రద్దుచేసి రైతు సంఘాల రెవిన్యూ అధికారుల మేధావులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. సమస్యలు పరిష్కరించడమే కాకుండా భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యలపై రైతులు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం



లేదు అని అన్నారు. ఏమైనా పొరపాట్లు జరిగితే అధికారులకు న్యాయం చేసే అవకాశం భూభారతి లో ఉందని అన్నారు. భూముల సర్వేకు లైసెన్సుడ్ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందని భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కానుంది అని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని వెసులుబాట్లు భూభారతిలో ఉన్నాయని అన్నారు భూభారతి తో కేతపల్లి మండలంలోని రైతులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.99 శాతం కేసులు భూభారతిలో తహసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని అన్నారు. కొటేషన్లు 30 రోజుల్లో అవుతాయని ఒకవేళ కాకపోతే ఆటోమేటిక్గా 31వ రోజు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జె శ్రీనివాస్,ఆర్డిఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా గడ్డం దశరథ గౌడ్

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయము ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో చదువుతున్న ఇద్దరు నిరుపేద కుటుంబానికి చెందిన జంపాల లావణ్య కు (ఇద్దరు కుమారులు) విద్యార్థులకు ఆదర్శ నంది



అవార్డు గ్రహీత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్ 20,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటా నాని మాట ఇచ్చారు.. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పాఠశాల కరస్పాండెట్ తోర్ర విష్ణు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న మా ఏకైక పాఠశాల సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల. విద్యార్థులు వేసవి సెలవుల్లో బావులు చెరువులు దగ్గరకు వెళ్లవద్దు అని జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిది శేఖర్ గౌడ్ చెరుకు శ్రీను గౌడ్ ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసీన్ సుధాకర్ సంతోష మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

తుంగతుర్తి, ఏప్రిల్ 23,(ప్రజా జ్యోతి) ప్రతి రైతు తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ



కోసం టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంఘం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పశువులకు గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పాల దిగుబడి తగ్గిపోతుందని తద్వారా రైతుకు ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఈ మేరకు గ్రామంలో 146 పశువులకు టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి డాక్టర్ నరేష్, సిబ్బంది నాగరాజు,రవి, గోపాలమిత్ర శ్రీనివాస్ రెడ్డి,పశుమిత్ర గణిత తో పాటు రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపేవారికి తస్మాత్ జాగ్రత్త

- కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష
- పలువురికి జరిమానా

కోదాడ టౌన్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):: మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ఒక్కరికి రూ.2000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు....మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## భూభారతి చట్టం చారిత్రాత్మక నిర్ణయం:కలెక్టర్ ఇలా త్రిపాఠి

### భూధార్ కార్డు వల్ల మోసాలు జరగవు
### 99% భూ సమస్యలు తహసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం

చిట్యాల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి): రైతులు ఆన్లైన్లో భూభారతి చట్టం లో భూముల వివరాలు ఆన్లైన్లో ఉంటాయని రైతులకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని భూభారతిలో సమాధానం దొరుకుతుందని అన్నారు. ప్రతి సంవత్సరము భూ రికార్డులను నవీకరణ చేసే రెడ్డి, ఎమ్మార్వో జీ కృష్ణనాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో భాగంగా బుధవారం నాడు చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో గతంలో కొన్ని భూములు నిషేధించి ఉంచి పార్ట్ బి లో పెట్టడంతో వాటికి పరిష్కార మార్గం లేకుండా పోయింది.
ఇప్పుడు భూభారతి చట్టం తో ఏదైనా వివాదాలు ఉన్న భూములకు హద్దులు నిర్ణయించి జియో కోఆర్డినేట్ ఏర్పాటు చేయవచ్చు భూములకు సంబంధించిన అన్నారు. ఇప్పుడు రైతు భూమి వివరాలు ఆన్లైన్లో పూర్తిగా తెలుసుకున్నాక ఎలాంటి భయం లేకుండా కొనుగోలు చేయవచ్చని అన్నారు భూధార్ కార్డు వల్ల మోసాలు జరగడానికి అవకాశం లేదని అలాంటి చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.గతంలో కొటేషన్లు తప్పు జరిగినట్లయితే సిసిఎల్ కమిషనర్ ఆఫీస్ కి వెళ్లాల్సి ఉండేది కానీ ఇప్పుడు అలాంటి అవసరం లేదని ఆర్డీవోకు అప్పీ ఇచ్చే అధికారం ఉందని తెలిపారు. 99% శాతం భూ సమస్యలు తహసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని కొన్ని సివిల్ వివాదాలు కూడా అధికారం సవరించే అధికారం రికార్డులను భద్రపరిచే అధికారము అధికారులకు ఉందని అన్నారు రైతు మోకా మీద ఉండి భూ ఆధార్ ఐడి కార్డ్ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు కొటేషన్ దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో తాసిల్దార్ చేయకపోతే 31 వ రోజు ఆటోమేటిక్గా అవుతుందని తెలిపారు సాదాబై నామాల సవరణలకు కాకుండా వివిధ రకాల సవరణలకు భూభారతి లో అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ అధ్యక్షులు నర్రా వినోద మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శీను, మండల వ్యవసాయ అధికారి గిరిబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణాధ్యక్షుడు చిన్న మల్లయ్య,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి,జనగాం రవీందర్ గౌడ్,యాకరి లింగస్వామి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 2 వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

– సమ్మెకు మద్దతు తెలిపిన విద్యార్థులు – సమ్మెలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పార్ట్ టైం అధ్యాపకులు చేపట్టిన నిరోధిక సమ్మె రెండో రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్ టైం అధ్యాపకుల ఆధ్వర్యంలో మంగళవారం కాశ్మీర్ పహాల్గావ్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ విద్యార్థులతో క్యాంపస్ ఆవరణలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలలో తమ సర్వీసులకు వెయిటేజీ ఇవ్వాలన్నారు. వెంటనే తమకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించి తక్షణమే తమకు న్యాయం చేయాలని పార్ట్ అధ్యాపకులు కోరారు.

**ఎమ్మెల్యేకు వినతి పత్రం**

పార్ట్ టైం అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కి వినతి పత్రం అందించారు. మీ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీల జాయింట్ సెక్రెటరీ డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా. కనకయ్య, డా. శ్రీను కేతవాత్, డా. రమేష్, డా.శ్రీకాంత్ గౌడ్, డా.పోతన, డా.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పాల్గహం లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఉగ్రవాదులు యాత్రికుల పై దాడి చేసేటప్పుడు వారిని హిందువులుగా గుర్తించి హిందువులను మాత్రమే దాడి చేసి చంపి, ప్రధానికి హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు చెప్పడాన్ని ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రాంతాల పేరిట, కులాల పేరిట, భాషల పేరిట హిందువులు విడిపోతే, ఉగ్రవాదులు మాత్రం ఏ ప్రాంతం, ఏ భాష, ఏ కులము అని చూడకుండా కేవలం హిందువులు అయితే చాలు వారిని చంపేశారని ఇకపై అయినా హిందువులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఉగ్ర దాడి నీ ఉపేక్షించేది లేదని సాధ్యమైనంత తొందరలోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇంతకు రెట్టింపు ప్రతీకార దాడులు జరుపుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, నక్సలైట్ల ను అణిచివేయటానికి పక్కా ప్రణాళిక తో ముందుకు పోతుందని, కాంగ్రెస్ మరియు కొన్ని ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అయినప్పటికీ త్వరలోనే భారత దేశంలో ఉగ్రవాదులను తుదముట్టిస్తామని అన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమం







**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 23.** బాన్సువాడ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని ప్రమీల పాల్గొనడం జరిగింది , గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారం మరియు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఇవ్వవలసి పోషకాహారం మొదలగు అంశములపై అవగాహన కల్పించడం జరిగింది,%జణూా% సౌభాగ్య బాన్సువాడ %వీూణూ% , మరియు యూనిసెఫ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మోహన్ ,నరేందర్ %మీూనూ% బీర్కూర్ , పోషన్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రియ, సూపర్వైజర్ లు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ రాష్ట్ర స్థాయి టాపర్‌ను సన్మానించిన ఎస్ ఆర్ గాయత్రి కళాశాల



**రాజంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థిని విశ్వామితి అద్భుత విజయం సాధించారు. హైదరాబాద్‌లోని ఎస్.ఆర్ గాయత్రి కళాశాలలో చదువుతూ, 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఈ విద్యార్థిని తన అసాధారణ ప్రతిభతో జిల్లాకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డిలో ఎస్.ఆర్ విద్యా సంస్థల జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకాంత్ విశ్వామితిని ప్రత్యేకంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో విశ్వామితి యొక్క కఠోర శ్రమ, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, విశ్వామితి యొక్క ఈ విజయం మా సంస్థకు గర్వకారణం. ఆమె పట్టుదల మరియు అధ్యయన నైపుణ్యం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలవడం గొప్ప విషయం. విశ్వామితి మా జిల్లాకు తిరుగులేని కీర్తిని తెచ్చింది అని కొనియాడారు. విశ్వామితి తన విజయానికి సంబంధించి, తన గురువులు, తల్లిదండ్రులు సతీష్ కుమార్, శ్రీపర్ణ, మరియు ఎస్.ఆర్ గాయత్రి కళాశాల సిబ్బంది అందించిన మార్గదర్శనానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం సదాశివనగర్, గాంధారి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. సదాశివనగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. సదాశివనగర్ లో రైతు బంటు భూమేష్ మాట్లాడుతూ, ధరణీ పోర్టల్ వలన రైతులకు అన్యాయం జరిగిందని, కుటుంబాల్లో గొడవలు జరిగాయని తెలిపారు. గాంధారి లో జరిగిన సమావేశంలో రైతు రాజన్న మాట్లాడుతూ,పేద రైతులను దృష్టిలో పెట్టుకొని భూ భారతి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతు లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ, ప్రజలు రైతులు సామరస్యంగా, ఓర్పుతో భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని, చట్ట ప్రకారం భూములు సంక్రమిస్తాయని తెలిపారు. ముకుంద రావు మాట్లాడుతూ, ధరణీ వ్యవస్థ వైఫల్యాలు చెందిందని , ధరణీ వలన పెద్దోడికి లాభం పేద వాడికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయలి

– జీవనాభృతి సంవత్సరానికి 12000/-రూ అమలు చేయాలి
– రెండు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కార్మికుల డబ్బులు విడుదల చేయాలి
– అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం
– నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సంయుక్త ఉపాధ్యక్షుడు బి కిషోర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయలనీ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం. నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సంయుక్త ఉపాధ్యక్షుడు బి కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 60 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇందులో 85 శాతం మంది చిన్న సన్నకారు రైతులు, మొత్తం రైతుల్లో 50 శాతం కి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 శాతం పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీరికి ఏడాది పొడవునా పని దొరకడం లేదు. పని దొరికిన కూలితో కుటుంబం నడవక. పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లి అక్కడ మున్సిపాలిటీ కార్మికులుగా డ్రైనేజీల్లో పనిచేస్తున్న పరిస్థితి వ్యవసాయ కార్మికులకు నెలకొంది అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉపాధి పనికి వెళ్తే సరైన కూలీ చెల్లించకపోగా కూలి డబ్బులు సకాలంలో రావడం లేదు అని అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలు జీవనాభృతి ఇస్తానని హామీని తుంగలోతొక్కి వ్యవసాయ కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అంబానీ అదానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు వేలకోట్ల రుణాలు మాఫీ చేస్తున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలను పట్టించుకున్న నాధుడే లేడు అని అన్నారు. సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి. 3 ఎకరాల లోపు భూమి కలిగిన వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలని.గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్న నెల పెన్షన్ రూ "2000/- ప్రకారంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కూలీలకు నెలకు రూ "2000/- ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయలను ఉపాధి కార్మికులతో ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికై విరాళం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 23.** మాచరెడ్డి మండలం కేంద్రం చుక్కాపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికై సికింద్రాబాద్ అల్వాల్ వాసులు గునుగంటి నరసింగరావు, అరుణ బుధవారం రూ. 11,116/-రూపాయలను విరాళంగా అందజేశారు. విరాళాన్ని ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, కార్య నిర్వాహక అధికారి శ్రీధర్ రావు కు అందజేశారు.

## అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి


– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** బుధవారం లింగం పేట్ మండల కేంద్రం లోని బిసి కాలనీ కి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. తాను కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ ను తొలగించి, అదే స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.

# సమాచార కమీషనర్లను నియమించాలి

– జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిలుతున్న భారతదేశంలో సమాచార హక్కు చట్టం – 2005 అమలులోకి రావడం వెనుక మేధావుల సైద్ధాంతిక దార్శనికతలు, స్వచ్ఛంధ సంస్థల జనజాగృతులు మరియు ప్రజల వీరోచిత పోరాటోద్యమాల నిర్విరామ కృషి ఎంతగానో ఉంది. ప్రజలకు సుపరిపాలన అందించడం లక్ష్యంగా 2005 అక్టోబర్ 12 నాడు దేశంలో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది. 'అవినీతిని నిరోధించడంలో పౌరులకు ఉన్న ఏకైక బ్రహ్మాస్త్రం'గా ఈ సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహదపడుతూనే ఉంది. కాని ఈ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్ళు కావస్తున్ననూ కూడా నేటికిని కూడా ఈ చట్టం సజావుగా అమలుకు నోచుకోకపోవడం లేదు. ఫలితంగా సమాచార హక్కు లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం రాష్ట్ర సమాచార కమీషన్‌లో ఒక ప్రధాన సమాచార కమీషనర్ తో పాటు గరిష్టంగా పది మంది సమాచార కమిషనర్లు ఉంటారు. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమాచార కమీషనర్ గాను బాధ్యతలు నిర్వహించిన బుద్ధా మురళి మరియు మిగతా కొందరు సమాచార కమీషనర్లు పదవీ విరమణ చేసి రెండేళ్లకు పైగానే గడిచిపోయింది. 2023 ఫిబ్రవరి 24 నాడు చివరి సమాచార కమీషనర్ కూడా పదవి విరమణ చేశారు. అయిననూ కూడా నేటికిని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ల నియామకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎండమావిగ మిగిలిపోవడం కడు విచారకరం. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కార్యాలయంలో ఈ రకంగా ప్రధాన సమాచార కమీషనర్ సహా సమాచార కమిషనర్ పదవులు ఏకంగా సంవత్సరాలకు తరబడి ఖాళీగా ఉన్నందున పౌరులు సమాచారం కోసం అప్పీలు చేసుకుంటున్నా కూడా వాటిని స్వీకరించి పక్కన పెట్టుకుంటున్నారు. తత్ఫలితంగా సమాచార కమీషన్ కార్యాలయంలో దరఖాస్తుదారుల సమాచార హక్కు అప్పీళ్లు పేరుకుపోతూనే ఉన్నాయి. 2024 డిసెంబర్ 28 నాటికి 10,688 అప్పీళ్లు సమాచార కమీషన్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయి. రోజురోజుకు ఈ అప్పీళ్లు పెరిగిపోతూనే ఉన్నాయి. ఇలా అధిక మొత్తంలో అప్పీళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. తత్ఫలితంగా నాటి నుండి నేటి వరకు కూడా ఏ ఒక్క కేసు పరిష్కారానికి నోచుకోకపోవడం గమనార్హం. అయిననూ నేటికిని ఆయా సమాచార కమీషనర్ల స్థానంలో కొత్త కమిషనర్లను నియమించకపోవడంతో దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతం. అందువలన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమాచార కమీషనర్లను నియమించాలి అని ప్రజలు మరియు సమాచార కార్యకర్తలు అడపాదడపా డిమాండ్స్ చేస్తూనే ఉన్నారు. సమాచార కమీషనర్లు ఉన్నప్పుడు అరకొర సమాచారం అయిననూ పౌరులకు అందుబాటులోకి వచ్చేది. ఇప్పుడు ఏకంగా కమీషనర్లు లేకపోవడం మూలంగా ఏ చిన్న సమాచారాన్ని కూడా ప్రజలు పొందలేకపోతున్నారు. సమాచార కమీషన్ కార్యాలయంలో ఆయా సమాచార కమీషనర్ పోస్టులు రెండేళ్లకు పైగానే భర్తీకి నోచుకోకపోవడం అంతిమంగా 'సమాచార హక్కు చట్టం లక్ష్యాలు అసలుకే ఎసరులా ఆవిరి అవుతున్నాయి' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. 'త్వరలో సమాచార కమీషన్ల నియామకం కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనికోసం నాలుగు వారాల గడువు కావాలి' అని ప్రభుత్వం గతంలో హైకోర్టుకు నివేదించిననూ ఆ దిశగా ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. అందువలన ఇకనైననూ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా సమాచార కమీషనర్లను నియమించేందుకు సమర్థవంతంగా కసరత్తుని చేపట్టాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. తద్వారా ప్రజలు సమాచార వారధిలో మరింతగా ముందడుగు వేయడానికి ఎంతగానో దోహదపడుతుంది అని చెప్పవచ్చు.

## రాముని పట్ల అంగన్వాడి పాఠశాలలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే

చిన్నకోడూర్ ,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):
మండల పరిధి రామునిపట్ల గ్రామంలో అంగన్వాడి పాఠశాలలో పోషకపక్షంలో భాగంగా ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ సిఆర్పి మౌనిక మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల దిట్టుగా గవర్నమెంట్





పాఠశాలలే ముద్దు అన్నారు. అభివృద్ధిలో అభివృద్ధిలో అసెస్మెంట్ కార్డ్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు చదువుతో పాటు. ఆటలు .పాటలు , డాన్సులు ,కథలు. పేక్లార్డులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె .మధు , దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పి .శంకర్ పంచాయతీ కార్యదర్శి కవిత, ఆశ వర్కర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్స్ సత్యవతి, రమ, అంగన్వాడి ఆయాలు రాములమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**రజతోత్సవ బహిరంగ సభకు విద్యార్థి, యువత పెద్ద ఎత్తున తరలి రావాలి**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్**

కొమురవెల్లి, ఏప్రిల్ 23:(ప్రజాజ్యోతి)
ఈ నెల 27వ వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని, విద్యార్థి, యువజన విభాగం పెద్ద ఎత్తున తరలి రావాలని కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో నిర్వహించే సభకి విద్యార్థి, యువజన విభాగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలన తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారిందని, కాంగ్రెస్ వైఫల్యాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు కెసిఆర్ గురించి మాట్లాడుతున్నారు అని,



కెసిఆర్ సందేశం కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. ప్రజలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, మోసపూరితమైన పాలనను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం అయిందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్, గురుకుల పాఠశాలల్లో చనిపోయిన విద్యార్థులకు 50 లక్షల ఎక్సగ్రేషియా ప్రకటించాలి అని అన్నారు.

## అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు

**కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్**

**పహల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన**

**కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి**



కొమురవెల్లి, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):
జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశం ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే, కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని, ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని, ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సంయమంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు మరియు పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పేరిట డబ్బులు వసూలు చేస్తుంది

సిద్దిపేట( ప్రజా జ్యోతి )
బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పేరిట అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ గంట సేపు అయినా పని చేయకుండా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఉందని కూలీ పనులు చేసి నట్టు నటించి వ్యాపారులను బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారు అని అన్నారు. పొద్దున నుంచి రాత్రి వరకు పని చేసిన కూలీలకు కనీసం వేలల్లో అయినా కూలీ డబ్బులు ఇవ్వరు అని బీఆర్ఎస్ నాయకులకు కూలి పని చేస్తే ఎక్కడైనా లక్షల డబ్బులు ఇస్తారు అని అన్నారు. మీతో పాటు కూలిపని చేసే కార్మికులను వెంబడి తీసుకువెళ్లి వారికి మీరు చేస్తున్న కూలీ రూపాయలలో వారికి కూడా అందించాలి అని అన్నారు. కష్టపడి పనిచేస్తున్న కూలీలకు కనీసం రూపాయలు రావడం లేదని మీ లాంటి నాయకులు కరిదైన కూలి చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు అని వారిని తీసుక వెళితే వారు ఆర్థికంగా ఎదుగుతారు అని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవం సభకు బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారు అని వ్యాపారస్తులు భయపడుతున్నారు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ కు వందల కోట్ల డబ్బులలో ఉన్న పార్టీ ఫండ్ ఖర్చు చేసుకోవాలనీ ప్రజలు వ్యాపారస్తుల జోలికి పోయి వారిని ఇబ్బంది పెట్టొద్దు అని అన్నారు. పది సంవత్సరాల పాటు దోచుకున్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా వ్యాపారస్తులను



బెదిరించడం అక్రమంగా వసూళ్లు చేయడం ఇకనైనా మానుకోవాలి అని అన్నారు. లేకుంటే ప్రజలు వ్యాపారస్తులు మీకు తగిన గుణపాఠం చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ నాజ్జు అనిల్ పాల్గొన్నారు.

## రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

### సర్కార్ బడుల్లోనే చక్కని చదువు

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి
విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు



విలువ లభిస్తాయని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో మండల విద్యాశాఖ అధికారి సతనారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు డాక్టర్ పెంటాచారి, ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాౖశ్రీనివాస్ చారి, బాగాన్నగారి రవీందర్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా పూర్వ విద్యార్థుల బయోడేటా పుస్తకం, పాఠశాల బడిబాట గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల వార్షిక నివేదికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అబ్దుల్ కలాం మాటలు గుర్తు చేస్తూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలియజేశారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల బయోడేటా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ పుస్తకంలో వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం, లైబ్రరీ, ల్యాబ్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నిష్ణతులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో బట్టి చదువులు అధిక ఫీజులతో తల్లిదండ్రులకు పెనుబారంగా మారాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారే ఉన్నత శిఖరాలకు



ఎదుగుతారన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. విద్యార్థులు పాఠశాలల కంటే తల్లిదండ్రుల వద్ద ఎక్కువ సమయం ఉంటారు. కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను ఎప్పటికప్పుడు వారి ప్రవర్తనను గమనిస్తుండాలి. మొబైల్, టీవీ, వాహనాలు వంటి వాటికి విద్యార్థులను దూరంగా ఉంచాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన మొదటి నలుగురికి ఒకరికి పది వేలు, మిగతా ముగ్గురికి ఐదు వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తానని ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాబునాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఏఏపీసి చైర్ పర్సన్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

### ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు

### పరిశుభ్రమైన ధాన్యాన్ని అందించి రైతులు మద్దతు ధర పొందాలి

### అదనపు కలెక్టర్ నగేష్ వెల్లడి

కొడిపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):
కొడిపల్లి మండలం మహమ్మద్ నగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ రైతులు



కొనుగోలు కేంద్రాల్లో పరిశుభ్రమైన ధాన్యాన్ని అందించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం. కొడిపల్లి మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలని రైతులు ధాన్యాన్ని పరిశుభ్రంగా చేసి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

### ఆకునూరులో ఏఏపీసీ సమావేశం

చేర్యాల ,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :
వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య తెలిపారు. అకునూరు గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు.



ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అయోధ్య, ఏఏపీసీ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలను బయట ఎక్కువగా తిరగనివ్వకుండా చల్లటి ప్రదేశంలో ఉండేటట్లు చూడాలన్నారు. బావులు, చెరువుల వద్దకు పిల్లలు ఈతలకు వెళ్లకుండా చూడాలన్నారు. పెద్దలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షల రిజల్ట్ పై విద్యార్థుల ఉత్తీర్ణతను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు సంపత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే, తాజా మాజీ ఎమ్మెల్సీ

మెదక్ (ప్రజాజ్యోతి):
హవెలిఘనపూర్ మండలం తాజా మాజీ జడ్పిటిసి సిహెచ్. సుజాత శ్రీనివాస్ రెడ్డి కూతురు సాహితి రెడ్డి వివాహం అభినవ్ రెడ్డి తో మెదక్ జిల్లా





కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్లో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి లు హాజరై నూతన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ళ. ఆంజనేయులు వంజరి. జయరాజ్,ఆర్ కె.శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, నాయకులులింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మెదక్ నియోజక వర్గంలోని మాజీ ఎంపీపీలు,జడ్పీటీసీ లు , మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు నాయకులు తదితరులు ఉన్నారు.

## హిందూస్థాన్ కాపాడుకోవాలి.. తీవ్ర వాదులను హతమార్చాలి

- **తీవ్ర వదులు ఐడీ కార్డులు చూసి మరి కాల్చారు**
- **జమ్మూ కాశ్మీర్ పహెల్గామాలో ఉగ్రవాదులు దాడి అమానుషం**
- **చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని దేవున్ని వేడుకుందాం**
- **బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్‌రాజ్ శేరికార్**

సిర్గాపూర్ ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలం పాడ్ గ్రామానికి చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్‌రాజ్ శేరికార్ బుధవారం నాడు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...జమ్మూ కాశ్మీర్ పహెల్గామాలో జరిగిన తీవ్ర వదులు జరిపిన కల్పుల్లో హిందూవులను మాత్రమే కాల్చి చంపారు. తీవ్ర వాదులు ఐడీ కార్డులు చూసి మరి కాల్చి చంపారంటే తీవ్రవాదులకు హిందువులపైన కక్ష సాధించు కొరకే ఇలాంటి సంఘటనలు చేస్తున్నారని అన్నారు. చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని దేవున్ని వేడుకున్నారు. వాక్ఫ్ బోర్డు సవరణ చేసినందుకు అన్ని



రాజకీయ పార్టీల ముస్లిం సోదరులంతా కలిసి మోడీని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేసారు, మరి పహెల్గామాలో జరిగిన ధీవ్ర వాదుల కాల్పుల్లో హిందూవులు అంటే భారతీయులు కాదా...? మరి వారి కోసం ఒక్క ముస్లిం వ్యక్తి కూడా విమర్శించక పోవటం ఎంతో దౌర్భాగ్యం అన్నారు. హిందూస్థాన్ని కాపాడుకోవాలని తీవ్ర వాదులను హతమార్చాలన్నారు. ముఖ్యంగా మన దేశంలో రోహింగ్యాల సంచారం యెక్కువ ఏదని మన నారాయణఖేడ్ లో ఉన్నట్టు తెలుస్తుందని వారిని గుర్తు చేసి తరిమి కొడతామని అరుణ్ రాజ్ శేరికార్ అన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డీలర్ల సమావేశం

సిర్గాపూర్ ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధవారం ఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ నూతన్ కుమార్ ఆధ్వర్యంలో మండల ఎరువుల దుకాణ (పర్టిలైజర్) డీలర్లన్దరికీ సమావేశం నిర్వహించారు. ఇందులో నూతన్ కుమార్ మాట్లాడుతూ...త్వరలోనే సీజన్ మొదలు కాబోతున్న దృష్ట్యా రైతులకు ఇబ్బంది కలగకుండా గోడౌన్లలో ఎరువులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అలాగే "%వా%" ఫామ్స్ ఇంక్లుషన్స్ ఎప్పటికప్పుడు విధిగా చేసుకోవాలన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో తప్పనిసరిగా లైసెన్సు కాపీలను డిస్ప్లేచేయ్యాలి. ఎరువుల వివరాలను విధిగా "%జుజూశీం%" మిషన్లో పొందుపరాచాలి. ఫిజికల్ స్టాక్ కు మరియు %జుజూశీం% లో నమోదు చేయబడిన స్టాక్ కు ఎట్టిపరిస్థితుల్లోనూ వ్యత్యాసం ఉండకూడదు. స్టాక్ రిజిష్టర్లలో ఎరువుల వివరాలు కొనుగోలు ఆధారంగా ప్రతి రోజు నమోదు చేయ్యాలి. కృత్రిమ కొరత సృష్టించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన, సర్టిఫైడ్ విత్తనం మాత్రమే అమ్మలి, నకిలీ విత్తనాల కొనుగోళ్లకు సహకరించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొనుగోళ్లకు సంబంధించిన బిల్ బుక్స్ వివరాలు విత్తనాలకు, ఎరువులకు మరియు పురుగు మందులకు వేరు వేరుగా నమోదు చేయ్యాలి. బిల్ బుక్కులల్లో కొనుగోలు చేసిన రైతుల వివరాలు, వారి సంతకాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల ఎరువుల దుకాణ (పార్టీలైజర్) డీలర్లు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ సి బ్లాక్‌లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై 23-4-2025 బుధవారం రోజున డివిజన్ కార్పొరేటర్ జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న సీసీ. రోడ్డ్ యు జి డి పనులను ఎలక్ట్రికల్ పనులు త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. జఈ కార్యక్రమంలో.బాబు. గురువయ్య నరేష్. రాము .నాగరాజు భాస్కర్. యాదగిరి. పాండు శంకర్. రాజు. వెంకటయ్య. బాలయ్య. భీమయ్య.తదితరులు బస్తీ వాసులు. పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన...

- రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి
- కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో ఇంటర్ విద్యార్థుల హవా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** నిన్నటి ఫలితాలలో గాజులరామారం విద్యార్థులు తమ సత్తా చాటారు. వీరిలో జకె. అవినాష్ 468/470 సి హెచ్ మధుమిత 466/47 ఎల్. నీతు 492/ 500 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. రాష్ట్ర టి పి సి సి ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులను అభినందించి అనేకమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కొనియాడారు ఈ సందర్భం గా తల్లి తండ్రుల యొక్క శ్రమ ను పొగడి విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

## ప్రజా ప్రభుత్వంలోనే విదేశీ పెట్టుబడులకు పెద్దపీట

• కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని షాపూర్‌నగర్‌లో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారీ కార్యాచరణ లో భాగంగా నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగాన్ని ప్రళదోలాడమే మన ముఖ్యమంత్రి ముఖ్యలక్ష్యం అన్నారు.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు సారథ్యంలో మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయ్ అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ తెలంగాణ శాఖ ఛైర్మన్‌ను అభినందించిన ట్రాపసా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) తెలంగాణ రాష్ట్ర శాఖకు ఛైర్మన్‌గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డిని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్‌లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలుగా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యా వాలంటీరలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి ఛైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, ఛైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ ఛైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో

## మహిళా నాయకురాలు అంజలి యాదవ్ పాల్గొనడంతో ఉత్సాహం




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా. కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 125 డివిజన్ గాజుల రామారంలో అధ్యక్షులు ఎండి లాయక్ అధ్వర్యంలో ద్వారకా నగర్ నుండి మల్లారెడ్డి నగర్ వరకు నిర్వహిం చిన 7వ రోజు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నతెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, గఫ్ఫార్, శ్రీనివాసరావు, అజయ్, రెహనా బేగం, శ్రీలత, శ్రీనివాస్ గుప్తా, కాజా, అజమ్, మహేష్, కామార బి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ మరియు రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

## ప్రభుత్వ బడిలోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు





మండల విద్యాధికారి

**పరిగి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన జరుపుతూ విద్యార్థులలో మానవతా విలువలు, ఉన్నతమైన విద్య ప్రమాణాలు, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలని పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్ తెలియజేశారు. బుధవారం పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఏం గోపాల్ గురుకుల పాఠశాలలలో మొదటి విడుదలనే సీట్లు సాధించిన గీతా తపస్విని, వైష్ణవిని వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు అందరికీ ప్రగతి పత్రములు (ప్రోగ్రెస్



కార్డ్స్) అందజేయడం జరిగింది. పాఠశాల యొక్క ప్రత్యేకతలతో రూపొందిం చబడిన బడిబాట కార్యక్రమం కరపత్రములను మండల విద్యాధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాఠశాల యందు అత్యున్నత విద్యార్హతలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాణిక్యం, జహీరా బి, జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్పర్సన్ అనురాధ, గ్రామ మహిళ సంఘాల అధ్యక్షురాలు అనిత పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత మేడం, శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు, అంగన్వాడీ టీచర్స్ పద్మమ్మ, చంద్రకళ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

• పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి • జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్






**తాండూరు ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :** ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు జిల్లా అదనప కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. బుధవారం రోజు తాండూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది తో ఏర్పాటుచేసిన సమక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో పురోగతి సాధించడంలో ఏ విధంగా ఉందని సమీక్షా నిర్వహించారు. అలాగే మంచినీటి సమస్య రాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో కూడా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రాజీవ్ యువ వికాస్, నర్సరీలు, ఉపాధి హామీ కార్మికులకు పని కల్పించాల్సిన బాధ్యత ఉంద న్నారు. రైతుల పంటలు నష్టపోకుండా అడివి పందుల నిర్మూలనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీవో సుశీల్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన, పేదల

## భూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం భూభారతి చట్టం

కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి ప్రతినిధి :** మునిపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి,తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రారంబించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం అంబేద్కర్ ఆశయ సాధన, పేద ప్రజలు తమ భూ సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి చట్టం అమలు చేస్తుందన్నారు. నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిం దన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్‌లో అందజేయవచ్చన్నారు. రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలన్నారూ. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ అధికారులు, రైతు లు రైతు సంఘ నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ఘనంగా పోచంపల్లి బ్యాంక్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** బ్యాంకులు కస్టమర్లకు నమ్మకంతో కూడిన సేవలందిస్తూ వారి ఆదరాభిమానాలు చూరగొనాలని తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ గ్రామంలోకి వెళ్లే రోడ్డు బ్రిలియంట్ స్కూల్ చౌరస్తా రోడ్డులో బుధవారం పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పోచంపల్లి బ్యాంక్ ఛైర్మన్ తడక రమేష్, బ్రాంచ్ మేనేజర్ ఎస్. రామచందర్ రావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీత శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచంపల్లి బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ తమ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో బంగారు ఆభరణములపై తక్కువ వడ్డీరేట్లతో రుణ సౌకర్యం, హౌసింగ్ లోన్స్, వ్యాపార అభివృద్ధికి రుణాలు, ప్రాధాన్యత రంగాలకు రుణ సదుపాయం, ఓవర్ డ్రాఫ్ సదుపాయం, వాహన ఖరీదు కొరకు రుణ సదుపాయం వంటివి తమ బ్యాంకులో కలవన్నారు. తమ బ్యాంకు కస్టమర్ల కోసం అందించే సేవలను తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల వినియోగదారులు సద్వి నియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కేవలం 550 రూపాయలతో సేవింగ్స్ ఖాతా, ఏటీఎం కార్డుకు 1200 రూపాయలతో, కేవలం 3000 రూపాయలతో కరెంటు ఖాతా సదుపాయం తమ ప్రత్యేకత అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తమ బ్యాంకు సేవలు కస్టమర్లకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, కో ఆప్షన్ డైరెక్టర్లు బిట్టు భాస్కర్,మక్తాల నరసింహ పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహబంధాలు బలంగా

- గీతంలో బ్యాడ్మింటన్, క్యారమ్ పోటీల హోరాహోరీ.
- అధ్యాపకులు, సిబ్బంది మధ్య సమ్మిళిత శ్రేయస్సు కోసం మూడు రోజుల టోర్నీ





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఏప్రిల్ 23 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం హైదరాబాద్ క్యాంపస్‌లో బుధవారం ప్రారంభమైన బ్యాడ్మింటన్, క్యారమ్ క్రీడా పోటీలు స్నేహపూరిత వాతావరణాన్ని ఆవిష్కరిస్తున్నాయి. అధ్యాపకులు, సిబ్బంది మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు, వారి శ్రేయస్సును పెంచేందుకు గీతం మహిళా సెల్, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్ డబుల్స్‌తోపాటు క్యారమ్ పురుషుల, మహిళల డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 23 నుంచి ప్రారంభమైన ఈ పోటీలు 25వ తేదీ (శుక్రవారం) వరకు కొనసాగనున్నాయి. విశ్వవిద్యాలయం పలు విభాగాల అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రారంభోత్సవంలో అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్. వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. క్రీడల సమన్వయ బాధ్యతలను సీఎస్‌ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వర్తిస్తున్నారు. విజేతలకు ముగింపు వేడుకలో ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించనున్నారు. క్రీడల ద్వారా సమ్మిళితత, సహకారం, ఆరోగ్యవంతమైన పోటీ సంస్కృతి పెంపొందేలా ఈ టోర్నమెంట్ మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. అధ్యాపకులు, సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధికి దోహదపడేలా గీతం తీసుకున్న ఈ చొరవ... సంస్థ నిబద్ధతకు నిదర్శనమని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## పోట్లీ మహారాజ్ దేవాలయ పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం

- చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన దేవాదాయ శాఖ అధికారులు
- ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయ కమిటీ నూతన ఛైర్మన్ ఎస్. ప్రసాద్ గౌడ్, పాలకవర్గ సభ్యులచే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈఓ నరేందర్‌లు ఆలయంలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేవాలయ శాఖ నూతన కమిటీగా బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. దేవాలయ నూతన పాలకమండలి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అలాగే దేవాలయ ఆస్తులను కాపాడడంలో కూడా పాలకమండలి కీలక బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## బోరు మోటార్‌ను మరమ్మతు చేయించిన మాజీ కౌన్సిలర్





**పరిగి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** వేసివి కాలంలో నీటి సమస్య లేకుండా అన్ని విధాలుగా చర్యలు చేపట్టడానికి ఎల్లప్పుడు అందుబాటులో వుంటానని 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలి అన్నారు. పరిగి మున్సిపల్ 14 వ వార్డు పరిధి ఖాన్ కాలనీ మందుల వీధిలో గృహాలకు నీటిని అందించే బోరు మోటార్ బుధవారం కాలిపోవడంతో మీర్ తాహేర్ అలి వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహాయముతో మండుటెండల్లో దగ్గర వుండి మోటార్‌ను మరమ్మతు చేయించి తిరిగి కాలనీలు నీటి సరఫరా అయ్యే విధంగా చేశారు. దీనితో కాలనీ వాసులు తమ కు నీటి కష్టాలు లేకుండ చేసినందున మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలికి తమ సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బందితో సహా కాలనీకి చెందిన కోళ్ల నరసింహ, గణేష్, సాయలు, పద్మమ్మ., కాశం వెంకటేష్, అంజమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోంది

- షాద్ నగర్ మాజీ చౌలపల్లి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆవేదన



**నందిగామ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని షాద్ నగర్ మాజీ చౌలపల్లి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోందనీ ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందాం. మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం... కలిసికట్టుగా ఉందాం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" అని షాద్ నగర్ మాజీ చౌలపల్లి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆవేదనతో తెలిపారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ చనిపోయిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. ఉగ్రవాదులను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బి.ఆర్.ఎస్. పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు చేరిక



**కల్‌ర్. 23. ఏప్రిల్ ప్రజాజ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్ ర్‌లో బుధవారం రోజు పలు పార్టీలకు చెందిన ప్రజా నాయకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు. పార్టీని వీడి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. కలేర్ మండలం ఖానాపూర్ +కేణ గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పెద్ద శంకరంపేట్ మండలం విరోజీపల్లికి చెందిన అమర్ సెట్ కొత్తపల్లికి గ్రామానికి చెందిన చంద్రకాంత్ మరియు వారి అనుచరులతో బీ. అర్. ఎస్ పార్టీలో కండువాలు కప్పుకొని చేరారు. పార్టీలో చేరుతున్న చేరికలు వలన బీఆర్‌ఎస్ పార్టీకి పునర్ వైభవాన్ని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అమర్సేట్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్... మరియు కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కృష్ణా సెట్ తదితర నాయకులు పాల్గొన్నారు

## పజా సమస్యల పరిష్కారమే నా మొదటి కర్తవ్యం

- బి.ఆర్.ఎస్.పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్.పార్టీ విప్పు కే.పి.వివేకానంద పెట్‌బశీరాబాద్‌లోని తన క్యాంపూ కార్యాలయంలో ప్రతీ రోజూ లాగానే ప్రజలను నేరుగా కలిసి వారి నుంచి సమస్యలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ఎమ్మెల్యే వినిపించారు. ఎమ్మెల్యే వారి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.అలాగే పలువురు స్థానికులు వివిధ శుభ కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేశారు.

## కన్నతండ్రిపై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

ధర్మపురి (ఏప్రిల్ 23)ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని కొసునూరుపల్లె గ్రామానికి చెందినా వేముల విక్రం రెడ్డి (వయస్సు 31 సం.లు) అనునతడు అతని తండ్రి అయిన వేముల సుకేందర్ రెడ్డిని రోకలి బండతో కొట్టి దాడి చేసి గాయపర్చగా వేముల సుకేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో భాగంగా వేముల విక్రం రెడ్డి ని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ జైలుకి పంపటం జరిగింది. ఎవరైనా వ్యక్తులు చట్టాన్ని ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్య తీసుకోబడునని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ లో జమ్మూ కాశ్మీర్ లో ఏప్రిల్ 22 , 2025 న జరిగిన ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పర్యాటకులకు నివాళు



లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మౌన ప్రార్థన నిర్వహించి శాంతి సందేశాలతో కూడిన నినాదాలు చెప్పారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాలని దేశభద్రతకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ , స్కౌట్స్ అండ్ గైడ్స్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రగతి పత్రాలు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి)
జగిత్యాలలో పాఠశాల చివరి పని దినం రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గర్ల్స్ జగిత్యాలలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డు లు) అందిస్తున్న జిల్లా విద్యాధికారి కె.రాము, ఎంఈఓ భీమయ్య, ప్రధానోపాధ్యాయులు ఏ రామానుజం.ఉపాధ్యాయ బృందం



విద్యార్థులు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కే రాము మాట్లాడుతూ విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సెలవులను వినియోగించుకుని మరింత ఉత్సాహంతో పాఠశాలలకు హాజరు కావాలని కోరారు.

## పెండింగ్ బిల్లు చెల్లించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,ఏప్రిల్23,ప్రజాజ్యోతి:
తెలంగాణా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8000 వేలకోట్ల బిల్లులు వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్ల అమర్నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల





రాపల్లి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకళ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 9,000 మంది ఉన్నారని వారి గ్రాటివిటీ కమిటేషన్ జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లులు దాదాపు 8 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు చంద్రకళ 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేశారని అంతే కాకుండా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా చేశారని అన్నారు అనంతరం చంద్రకళని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు నరేంద్ర మండల విద్యాధికారి జమున అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు శ్రీనివాస్ ప్రశాంతి ఉపాధ్యాయులు విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన వన్ నేషన్ ,వన్ ఎలక్షన్ సదస్సులో పాల్గొన్న న్యాయవాది నక్కా ప్రమోద్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):



ఒకే దేశం – ఒకే ఎన్నిక విధానంపై., ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో మేధావులు, న్యాయవాదులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులతో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ నుంచి ఎంపిక చేసిన పదిమందిలో కరీంనగర్ జిల్లా నుంచి పాల్గొన్న న్యాయవాది నక్కా ప్రమోద్ పాల్గొన్నారు. అనంతరం గ్రామీణ స్థాయిలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు మన్సుక్ మాండవియా, ధర్మేంద్ర ప్రధాన్, శివరాజ్ సింగ్ సునీల్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆధిపత్యాన్ని కొనసాగించిన జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి)
విద్యార్థులకు అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని, నాణ్యమైన బోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని అందుకు నిదర్శనం నిన్నటి ఇంటర్మీడియట్ ప్రథమ %ద% ద్వితీయ సంవత్సరం ఫలితాలే అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక పురానిపేటలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర కృషితో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం మార్కులు మరియు జగిత్యాల జిల్లాలో అగ్రస్థానం సాధించడం చాలా చారిత్రాత్మక విజయం అని కొనియాడారు.ఈ ఫలితాలను సాధించడంలో అధ్యాపకుల కృషి ఎంతగానో చెప్పడంలో అతిశయోక్తి లేదని చెప్పారు.ముఖ్యంగా తల్లిదండ్రులు రెండు సంవత్సరాలు పాటు వారు అందించిన సహకారం చాలా అమూల్యమైనదని మరియు అభినందనీయమని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను హఫ్సా హస్నాయన్ 468,సౌందర్యకారి లహరి 468,వి అంజన 467,అనుగంటి నిషిత 467, ఎం ప్రత్యూష 466,పి నవ్య 466,బి అనన్య రెడ్డి 466,జి చరిత 466 చరణ్ 466.మార్కులు సాధించారు మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 493,ఎండి సంసియా 492 ,అర్ఫా తనీమ్ 491,మహీరా బాశ్రీ 491 ,కే మౌనిక 490,అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 1.సోబియా తస్నామ 436 మార్కులు రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి ప్రసీద 994,వర్నిత్ 993,కృష్ణవేణి 992 ,ఫిర్దోస్ 992,ఏ నిషిత 991,పి మైథిలి 991,ఎన్ శ్రీయుక్త 990 మార్కులు సాధించారు.రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో సలేహా తభసుమ 990 అభినందన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను అద్భుతంగా సాధించి జిల్లాకు వన్నె తేవాలని వారు కోరారు.ఈ విద్యార్థులు పాల్గొన్నారు.అభినందన సభలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులు నరేందర్ రెడ్డి




కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థల్లో అనుసరిస్తున్న బోధన పద్ధతులు చాలా ఆదర్శనీయమైనవని వారిని ప్రశంసించారు.

## డబల్ బెడ్ రూమ్ నిర్మాణా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):
జగిత్యాల పట్టణ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్ట్ జగిత్యాల ప్రతి నియోజకవర్గానికి 1500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా ఎక్కడ తీసుకుంటున్నారు.పేదింటి సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని,మౌలిక సదుపాయాలు దాదాపు పూర్తి అయ్యాయని అన్నారు.డబల్ బెడ్ రూం కాలనీలో నూతన గృహ ప్రవేశం చేసిన 23 వార్డు కి చెందిన పల్లికొండ భాగ్య,21వ వార్డు కి చెందిన సిరిమల్ల లావణ్య





మౌలిక వసతుల నిర్మాణ పనులను అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ.నేడు 4520 ఇండ్లను పూర్తి చేశారు.దాదాపు 2800 ఇండ్లకు సీసీ రోడ్డు పూర్తి చేశారు.16 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకును సరస్వతి గుట్టపై నిర్మించారు. బుధవారం రోజు డబల్ బెడ్ రూమ్ కాలనీలో పలువురు నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభా కాంక్షలు తెలిపారు .గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు సైతం మౌలిక వసతుల కల్పన జరగలేదు.రాష్ట్రంలో అతిపెద్ద డబుల్ బెడ్ రూమ్ పూర్తి చేయలేదు.నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీని జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగిందని గెజిట్ కూడా రావడం జరిగిందని జగిత్యాల మున్సిపల్ నుండి నిధులు కేటాయించడం సిబ్బంది నియమించడం జరుగుతుందని అన్నారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో 32 కోట్ల తో మౌలిక వసతులు కరెంటు నీళ్ల వసతి ,డ్రైనేజీ పనులను పరిశీలించారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సైతం సరైన వసతులు లేవని వారికి కూడా మౌలిక వసతులు మరియు చెట్ల పొదలు తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు లబ్ధిదారులు వెంటనే వారికి కేటాయించిన ఇండ్ల లో ఉండాలని,కొందరు ఆకతాయిలు ధ్వంసం చేసే అవకాశం ఉందని కోరారు.దాదాపు 25 వేల మంది భీద మధ్యతరగతి ప్రజలకు వసతి కల్పన లక్ష్యం గా ఇండ్ల నిర్మాణం.అర్హులైన లబ్ధిదారులకు మిగిలిన 700 ఇండ్లను పారదర్శకంగా అందజేస్తాం.భీద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రం లో ముఖ్యమంత్రి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నారు.డబల్ బెడ్ రూం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది అన్నారు.డబల్ బెడ్ రూమ్ కాలనీకి అవసరమైన స్మశాన వాటిక గుడి బడి ఇతర వసతులు త్వరలో కల్పిస్తాం నాగభూషణం కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు అడువాల లక్ష్మణ్, బోడ్ల జగదీష్,వీరబత్తిని శ్రీనివాస్,జుంబర్తి రాజకుమార్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,ఆరుముల్ల పవన్,రంగు మహేష్,ప్రవీణ్, యం ఏ ఆరిఫ్,చిట్లమనోహర్,ముఖీద్,గూడూరి రాజు,రమేష్ రామగిరి,వరుణ్,భూషణం,జగదీష్,ఖలీల్, డి ఈ నాగేశ్వర్ రావు, ఏఈ లు శరన్,అనిల్,శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి,రాము,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మతం అడిగి మారణకాండ సృష్టించడం అత్యంత హేయనీయం

### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ ఖండన

### జమ్మూ కాశ్మీర్లో ఉగ్రమూకల దాడిపై భగ్గుమన్న బీజేవైఎం

### ఉగ్రమూకల దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):
జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింద న్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట



సాయి,సంపత్,అనిల్, అజయ్,పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,నాగసముద్ర ప్రవీణ్,శశికుమార్, జిల్లా కార్యదర్శిలు విజయ్,కుమార్, ఈసంపల్లి మహేశ్,జిల్లా అధికార ప్రతినిధిలు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమరసింహారెడ్డి,శివారెడ్డి,సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ,సతీష్,వినయ్, కరుణాకర్,ప్రవీణ్,రాజ్, అజయ్,చందు,వినయ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు.బుధవారం



గోదావరిఖని భాస్కరరావు భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలను వేగవంతం చేస్తోందని ఆరోపించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్ లుగా విభజించి,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని రాజకుమార్ మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి పేద ప్రజల కడుపు కొట్టి కార్పొరేట్ కంపెనీల కు దోచి పెడుతుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సమ్మె చేపట్టాలని అన్ని కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు నిర్ణయించినట్లు తెలిపారు.కొత్త గనులు,సంస్థ పరిరక్షణ,కార్మిక హక్కుల సాధన,యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం జరిగే ఈ సమ్మెలో సింగరేణి కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రాజకుమార్ కోరారు.సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం తో స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కొన్ని కార్మిక సంఘాలు తామే సాధించామని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని కార్మికులు నమ్మొద్దని,ఎవరు ప్రభుత్వం తో మాట్లడడం లేదని,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం యాజమాన్యం తో మాట్లాడుతుందన్నారు.అలవెన్సులపై ఆదాయపు పన్ను ను మినహాయింపు కోసం కమిటీ వేసిందని,ఆ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందనిన్నారు.కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశ పెట్టేందుకు యాజమాన్యం అంగీకరించిందని అందులో భాగంగా యైటింక్లయిన్ కాలనీ లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి లో ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. మాట్లాడుతూ కొంత మంది సింగరేణి అధికారులు గత ప్రభుత్వం లో అనుసరిస్తున్న విధానాలను అమలు చేసి కార్మికుల ను ఇబ్బందులకు గురి చేస్తూ ఏఐటియుసి ని బదానం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.కార్మికుల సంక్షేమం,సంస్థ పరిరక్షణ కోసం అధికారులు కృషి చేయాలని,కార్మికులు,అధికారులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏదైనా తప్పు జరిగితే కంపెనీ నిబంధనలు పాటించి చర్యలు తీసుకోవాలని,తప్పు చేయకున్నా వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు.ఈ విధానం మానుకోవాలని ఆయన హితవు పలికారు.కావాలని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి,కే.స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీనివాస్,కే.కనక రాజు,ఎం.ఎ.గౌస్,దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా చలిమేడ బర్త్ డే వేడుకలు

కొనరావుపేట: ఏప్రిల్.23(ప్రజా జ్యోతి)
రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు మండల కేంద్రంలో బిఆర్ఎస్



పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ పాక్స్ చైర్మన్ బండ నరసయ్య డైరెక్టర్లు సత్యనారాయణ రావు మాజీ సర్పంచులు గంగాధర్ లక్ష్మణ్ నాయకులు గంగసాని రమణారెడ్డి దొంతరవేణి శ్రీనివాస్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ ప్రవీణ్ పరశురాములు లక్ష్మణ్ యాస రాజ%శీ% తదితరులు ఉన్నారు.

## కూనారం గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర


కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23:
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పోచమ్మ దేవత బోనాలు కార్యక్రమాన్ని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు బోనాలతో శివసత్తుల



పూనకాలతో డబ్బు చప్పులతో భారీ ఊరేగింపు నిర్వహించి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పెండం రాజేశం వైస్ చైర్మన్ జంగేటి కొమురయ్య కోశాధికారి ఎల్లవే న స్వామి జంగేటి సదానందం జంగేటి సదయ్య కంకణాల నరసయ్య మూడుస రాజు పిండం రవీందర్ కుంభం సంజీవ్ జంగేటి కుమార్ జంగేటి రాజు ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

కొనరావుపేట: ఏప్రిల్.23(ప్రజా జ్యోతి)
కొనరావుపేట మండలం లోని నాగారం గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన కొమ్ము పోశయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ 50 కేజీల బియ్యం కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు



ఇందులో మండల ఉపాధ్యక్షులు భాస్కరరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పల నాగభూషణం నాయకులు జనార్ధన్ ప్రశాంత్ చంద్రయ్య అంజయ్య మల్లయ్య రాములు భూమయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## మా పాప- మా ఇంటి మణిదీపం కార్యక్రమం లో కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి

### ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులకు సన్మానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
బుధవారం స్థానిక మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమం లో భాగంగా



నిజాంపేట్ 42వా డివిజన్ లో దామల భార్గవ్ శిరీష దంపతులను బుదవారం ఐసీడీఎస్ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి పాప తల్లిదండ్రులను సన్మానించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజం లో మహిళలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందుంటున్నారు ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా భాద్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్తు కల్పించాలి అని కోరారు..... ఈ కార్యక్రమం లో ఖమ్మం అర్బన్ సీడీపీవో వీరబ్రమ్మ,నిజాంపేట్ సెక్టార్ సూపర్వైసర్,విజయ కుమారి,ముంతాజ్ ,భవానీ,శ్రీదేవి,నాగమణి,నాగుల్ మీర,నాగమణి,ఫర్జానా,జరీనా,గీత, ధనలక్ష్మి,కల్పన, ఏఎన్ఎం కావ్య, ఆశ వర్కర్ లక్ష్మీ అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కారం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఏప్రిల్ 23 న నిర్వహించుకునే ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని,ఆ సందర్భముగా సుడా జేపీఓ ఇటికాల భాస్కర్ సంకలనం చేసిన టి పి బి ఓ ఎస్ హ్యాండ్ బుక్ ను సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆవిష్కరించారు.క్రొత్తగా టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యగం లో చేరిన టౌన్ ప్లానింగ్ అధికారులకు,టౌన్ ప్లానింగ్ విధులపై ప్రాధమిక విషయ పరిజ్ఞానం అందించటం



కోసం ఈ పుస్తకాన్ని వివిధ జీవో లను క్రోడీకరించి సంకలనం చేయటం జరిగింది అని ఇటీకాల భాస్కర్ తెలిపారు.. ఈ సందర్భముగా కమిషనర్ రచయితని అభినందించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ సీపీఓ రాజ్ కుమార్, ఏసీపీ వసుంధర, ఏపీఓ ఖాదర్, టీపీస్ నరేష్ పాల్గొన్నారు.

## మిస్ట్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

సత్తుపల్లి ఏప్రిల్23 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో




బుధవారం మెడ్ ప్లస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 38 మంది విద్యార్థులు ప్లేస్మెంట్ డ్రైవ్ లో సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ రాజా జయవరపు, ఐ క్యు ఎ సి. కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్, క్లాస్ ఇన్చార్జి గంట మానస పాల్గొనటం జరిగింది. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ, అధ్యాపక బృందం, మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు .

## పాఠశాలకు బీరువా, ర్యాకులు వితరణ

ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :
మండలంలోని ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలకు పలువురు దాతలు బీరువా, ర్యాకులను కిన్నెర మల్లేష్ కుమార్, యశోదలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు ఆరెం రవికుమార్ లకు వితరణగా అందజేశారు. బుధవారం ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో జరిగిన పిటిఎం సమావేశంలో కిన్నెర మల్లేష్ కుమార్- యశోద దంపతులు పాఠశాలకు బీరువా, ఎస్ యంసి చైర్మన్ కుంజ రాంబాబు-కృష్ణవేణి, పొడుగు పోషాలు- ప్రియాంక, పొడుగు రాంబాబు లు కలిసి 3 ర్యాకులు పాఠశాలకు అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులకు రాత పుస్తకాలు, తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, 5వ తరగతి పూర్తి చేసుకొని వెళుతున్న 7గురు విద్యార్థులకు ప్రత్యేక బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటి డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ముత్తారపు కట్ట మాజీ సర్పంచ్ మంకిడీ కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

### డాక్టర్ కూరపాటి, డాక్టర్ కేవీకె, కవి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక మైనారీటి హక్కుల సాధన జరగాలంటే గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం అని వక్తలు ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కేవీ కృష్ణారావు, ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్, రూరల్ సీ.ఐ. రాజు అన్నారు.. బుధవారం ఖమ్మం సంఘ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల సన్నాహక సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.. మైనారిటీల హక్కుల సాధన, వక్ఫ్ భూముల సవరణ చట్ట%శీ% రద్దు అంశాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ గాంధేయ మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూ.. హక్కులను సాధించుకునే దిశగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కృషి చేస్తుందని అందుకు తమ సలహాలు సూచనలతో పాటు సహాయ సహకారాలను అందిస్తామని వారన్నారు..గడ్డిపోచలను మోకుతాడు వలె...దృఢంగా మన ఐక్యతకు నిదర్శనంగా నిలవాలనివారుఆకాంక్షించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ వేదిక కార్యక్రమాల నిర్వహణ ఉండటం అభిన%శీ%దనీయమని ఉద్ఘాటించారు.. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు చట్టంను కేంద్రం తక్షణమే రద్దు చేసుకోవాలని వారు కేంద్రాన్ని కోరారు.. సమస్యల పరిష్కారం కోసం బహు జనుల%శీ%తా ఈ వేదిక ద్వారా తమ గళాన్ని స్వరాన్ని శాంతి మార్గంలో వినిపించాలని సూచి%శీ%చారు.. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పరిధిలో గల పలు సమస్యల పరిష్కారం, ముస్లిం మైనారిటీల ఆత్మ గౌరవ రక్షణ కోసం దేశవ్యాప్త శాంతి ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తమ సంఘం పనిచేస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాల అమలు, పథకాల ప్రవేశంలో సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఆయన విమర్శించారు.. ముస్లిం మైనార్టీలకు చెందిన సంక్షేమ పథకాలలో సబ్ ప్లాన్ ను కేటాయిస్తే... ముస్లిం మైనార్టీల కోసం నిధులు కేటాయించ బడతాయని, ఆ నిధులు దారి మల్లె అవకాశం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు చెందిన ముస్లిం కార్పొరేషన్ సంస్థలకు నిధులు కేటాయిస్తే ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములు (దేవుడి మాన్యాలు)లను ముస్లిం మైనార్టీల నుంచి లాక్కునే హక్కు కానీ, ముస్లిం మైనార్టీలకు చెందిన ఈ వక్ఫ్ భూములలో ముస్లిమేతరులను సభ్యులుగా చేరుస్తూ తీసుకునే నిర్ణయాలు కానీ ముమ్మాటికి సరికాదని హెచ్చరించారు.. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించక ముందు నుంచే రాజులు, దేవుడు మాన్యాల పేరుతో హిందువులు సైతం దేవాథాయా భూములుగా పీర్ల చావిడికి, దర్గాలకు మసీదులకు భూములను ధారాదత్తం చేశారని ఆయన గుర్తు చేశారు..వక్ఫ్ భూములు ఏ ప్రభుత్వానికి చెందిన భూములు కావని, వక్ఫ్ భూములలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములకు చెందిన సవరణ చట్టంను తక్షణమే




రద్దుచేసి ముస్లిం మైనార్టీల ఆత్మ గౌరవంను కాపాడే విధంగా కృషి చేయాలని సూచించారు.. భారతదేశ వ్యాప్తంగా ఏ పార్టీ నేత అయినా అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ముస్లిం మైనార్టీల కృషితోనే సాధ్యం అయిందని, అన్నారు.. కానీ శ్రమ తప్ప ఫలాలు మాత్రం ముస్లి%శీ% మైనారిటీలకు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాలుగు మండలాల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆయన శాలువాలు జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ నేతలు సాదిక్ అలిని శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ సన్నాహక సదస్సులో పలు మండలాల అధ్యక్షులు నేలకొండపల్లి అధ్యక్ష,కార్యదర్శులు సుభాని మియా, అహ్మద్ మియా, మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ సైదా సాహెబ్, ఎస్కే సుభాన్, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ గౌస్ పాషా, షేక్ హుస్సేన్, కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ సైదా పాషా, మహమ్మద్ రషీద్ మౌలానా, పాల్గొన్నారు.. సదస్సులో ప్రసంగించిన వారిలో డాక్టర్ నజీరుద్దీన్, హుస్సేన్, మౌలానా యాసిన్, ఆలీ%శీ% ఆరిఫ్, గౌస్, ఖాసీం, జబ్బార్, రషీద్, ఇబ్రహీం ఖాన్, వున్నారు. ఈ సదస్సులో నాయకులు ఖాజామియా, అబ్దుల్, సోందుమియా, ఇబ్రహీం, హుస్సేన్, లతీఫ్, మౌలానా సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత పర్యటనకు రక్షణా కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను




కిరాతక చర్య అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు ఎం ఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్.కె మీరా సాహిబ్, బండారు రమేష్, ఎన్.మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎస్.కె నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోండి

### ఇల్లందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య

ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల పిల్లలు మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఏరియా



జిఎం వీసం. కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను, ఉద్యోగుల పిల్లలు నీట్/ ఎంసెట్, ఎన్ఐటి (జెఈఈ మెయిన్స్)/ ఏఐఐయంఎస్/ బిట్ శాట్ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, సంబంధిత విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందిన వారికి సింగరేణి సంస్థచే ప్రతి విద్యా సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ పొందుటకు ఉద్యోగులు సంబంధిత గని, విభాగాలలో దరఖాస్తుతో పాటు ర్యాంక్ కార్డు, అలాట్మెంట్ ఆర్డర్, అడ్మిషన్ కార్డు, ఫీజు చెల్లించిన రశీదు జరుతపరచాలని సూచించారు. ఎంసెట్/ నీట్ ప్రవేశ పరీక్షల్లో 2వేల నుంచి 8వేల లో ర్యాంక్ లోపు ఉన్న వారే అర్హులని పేర్కొన్నారు.

## విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

### - మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :
భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలోని డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఇందిరా మార్కెట్ ఆర్యవైశ్య సత్రం వీధి లో విద్యుత్ సమస్యను




పరిష్కరించాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ నాలుగో వార్డ్ మెంబర్ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోజురోజుకీ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నాలుగో వార్డ్ పరిధిలోని కొన్ని ఏరియాలలో విద్యుత్ అప్ అండ్ డౌన్ అవుతూ లో వోల్టే సమస్యతో ఏసీలు, కూలర్లు కూడా తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వార్డు పరిధిలో అనేకచోట్ల ఈ సమస్య ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు చొరవ చూపి ట్రాన్స్ఫార్లు ఏర్పాటు చేయడంతో చాలావరకు సమస్య పరిష్కారం అయిందని, ఇదే సందర్భంలో వార్డు పరిధిలో ఇందిరా మార్కెట్ డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఆర్యవైశ్య సత్రం పరిసర ప్రాంతాలలో సమస్య ఇంకా తీవ్రమవుతుందని ఈ ప్రాంతంలో కూడా ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ వీలైనంత త్వరగా లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్, వై ఉపేంద్ర, బి చైతన్య ఎం వెంకటేశ్వర్లు, నజీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలనిహా కలెక్టర్హా





ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా సూచించారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

### పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపిక జరగాలి- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :
అర్హత ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా లబ్ధిదారులకు వెంటనే పంచాయితీ హౌసింగ్ అధికారులు ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశానికి మచ్చ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో అట్టహాసంగా స్వయాన ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికీ ఒక ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాకపోవటం సిగ్గుచేటని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలపై పేరుతో పంచాయితీ అధికారులు ఇప్పటికీ నాలుగైదు సార్లు ఫోటోలు తీసుకొని వెళ్లారు తప్ప ఇండ్లు ఎవరికి వచ్చాయో ఎంతమందికి వచ్చాయో అధికారిక లిస్టులు ఇంతవరకు బయట పెట్టలేదని దీనివల్ల లబ్ధిదారులు ఇల్లు వచ్చిందో లేదో తెలియక గందరగోళ పరిస్థితులలో ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయితీ హౌసింగ్ మండల పరిషత్ అధికారులు సమన్వయంతో నిజమైన లబ్ధిదారుల వివరాలను




బహిర్గతం చేయడంతో పాటు ఖాళీ స్థలం నుండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా ప్రతి పేదవాడిని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి కావలసిన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా యువవికాసం కోసం ఎంతోమంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన యువకులకు రుణాలు మంజూరు చేయాలని మచ్చ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి ఏ ఒక్క పథకం కూడా సంపూర్ణంగా లబ్ధిదారులకు చేరడం లేదని పేరుకే పత్రికలలో పథకాలు కనిపిస్తున్న ఈ తప్ప అర్హులైన పేదలకు చేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యల సర్వేను నిర్వహిస్తున్నారని సర్వేలో వచ్చిన సమస్యలపై అదేవిధంగా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందాలని డిమాండ్ చేస్తూ మే 5వ తారీఖున ఆర్డీవో కార్యాలయంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని మచ్చ స్పష్టం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు,సున్నం గంగా, కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, పుస్తెల జ్యోతి, కొరడా శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్‌ను తొలగించాలంటూ ప్రవేట్ టీచర్ల ధర్నా

మేడ్చల్(ప్రజాజ్యోతి):
మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలంలోని నల్లచెరువు దగ్గర ఉన్నటువంటి శ్రీ చైతన్య స్కూల్లో పనిచేస్తున్న టీచర్లను గత ఆరు నెలలుగా ప్రిన్సిపల్ జ్యోత్స్న వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోత్స్న గారు అక్కడ పని చేస్తున్నా ఉ







పాధ్యాయులను బానిసలుగా చూస్తున్నారని, అసభ్యకరంగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చిన్న విషయానికి టీచర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, అన్ పార్లమెంటరీ పదజాలంతో దూషిస్తూ, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని టీచర్లు తెలిపారు. అందుకే ప్రిన్సిపల్ జోత్స్న తొలగించాలని అందరు టీచర్లు కలిసి యాజమాన్యం కు మెమొర%శీ%డం ఇచ్చామని, అయినా కూడా యాజమాన్యం ఇంతవరకు ఆమె పైన ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ధర్నాకు దిగవలసి వచ్చిందని మందా ఎల్లన్న టీచరు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్స్ %డ% నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ప్రిన్సిపల్ జ్యోత్స్నను వెంటనే తొలగించి, మంచి ఎడ్యుకేషన్ తో కూడినటువంటి వాతావరణం కల్పించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ టీచర్లు యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రవేట్ టీచర్లకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి అండగా పోరాడుతామని తెలిపారు. ప్రిన్సిపల్ జ్యోత్స్నను తొలగించే వరకు మా పోరాటం ఆగదని, ఒక్క ప్రిన్సిపుల్ కొరకు 30 మంది టీచర్లను మరియు నాన్ టీచింగ్ సిబ్బందిను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్య స్పందించి ఇక్కడ పనిచేస్తున్న టీచర్ల ఆవేదనను అర్థం చేసుకొని ప్రిన్సిపల్ జ్యోత్స్న ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, నవీన్, నరేష్, వరలక్ష్మి, విష్ణు ప్రియ, శ్రీజ, స్వప్న, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యంలి



దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి గతంలో సర్వే పూర్తయినప్పటికీ భూసేకరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయమై ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి నిన్న ధంసలాపురం అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం, చేపట్టకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అట్టి విషయమై ఈరోజు సికింద్రాబాద్ రైల్వే జీఎం నీ కలసి దంసలాపురం అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం భూసేకరణకు కొరకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరగా రైల్వే జీఎం సానుకూలంగా స్పందించిన నిధుల మంజూరు కి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్ధరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ- చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు- చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు- చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు-దిట్టమైన ఏర్పాట్లు- చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.



# భూ భారతిని దుర్వినియోగం చేస్తే ఉపేక్షించం: మంత్రి పొంగులేటి

తుంగతుర్తి, ఏప్రిల్ 23,(ప్రజా జ్యోతి):
'భూ భారతి' చట్టాన్ని ఎవరు దుర్వినియోగం చేసినా ఉపేక్షించేది లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. రైతు లేనిదే.. రాజ్యం లేదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూ సమస్యల పరిష్కారం రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నారు. ఈ అవగాహన సదస్సుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,







శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ%శొ%తమ ప్రభుత్వం రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచనతో ఈ చట్టం తీసుకువచ్చామని తెలిపారు. గ్రామ పరిధిలో ఉండే అధికారులతోనే ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా ఈ చట్టాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన ధరణి వల్ల రైతులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, భూ వివాదాలు పెరిగాయే కానీ తగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజా పాలన ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగలేదన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్తో కొల్లగొట్టిన భూములను భూభారతి చట్టం ద్వారా పేదలకు రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలనలో పంచుతామని చెప్పారు. గత ప్రభుత్వం రెవెన్యూ చట్టాలను తుంగలో తొక్కుతూ వారికి అనుకూలంగా ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆర్డీఓ వేణుమాధవ్,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నూతనకల్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ లు నాగం జయసుధ, గుడిపాటి సైదులు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి బాసటగా ప్రభుత్వం, ఐఎన్టియుసి

ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :
గడ్డు పరిస్థితుల్లో ఉన్న సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్టియుసి బాసటగా నిలుస్తున్నాయని ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి మనుగడ కోసం సి అండ్ యండి ప్రభుత్వం, ఐఎన్టియుసి సంఘాలు పూర్తిగా సహకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కనిస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సలహాలిస్తున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా శరవేగంగా వస్తున్న మార్పులు బొగ్గు ఉత్పత్తి రంగానికి శరాఘాతంగా మారినాయన్నారు. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా బొగ్గు గనులను అదానికి ఇతర ఆశ్రీత పెట్టుబడిదారులకు కట్టబెట్టే చర్యలు చేపడుతుందని ఆరోపించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలతో రాష్ట్రాన్ని, సింగరేణి బొగ్గు గనులను భ్రష్టు పట్టించడం జరిగిందని విమర్శించారు. గత పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ఉద్యోగ వనరుగా విరాజిల్లిన సింగరేణికి కొత్త గనులు రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వం భేషజాలకు పోయి నూతన గనులు లేకుండా చేసి భవిష్యత్తును అంధకారం చేసిందని పేర్కొన్నారు. అనేక సవాళ్ళ మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో సింగరేణిని గాడిలో పెట్టె ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలిపారు. ముందుగా సి అండ్ యండి పదవీకాలాన్ని పొడిగించే ప్రతిపాదనను కేంద్రానికి పంపి అనుమతులు సాధించారన్నారు. అంతే కాకుండా సింగరేణి కార్మికోద్యమ నాయకుడు, సంస్థ గతంలో సిక్ ఇండస్ట్రీ గా మారినప్పుడు అప్పటి ప్రధాని పివి నరసింహారావు,





ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ లను కలిసి రూ. 400 కోట్ల అప్పుకు మారటోరియం సాధించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ బి. జనక్ ప్రసాద్ ను కనీస వేతనాల చట్టం అమలు బోర్డు ఛైర్మెన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. వీరిరువురూ సింగరేణి మహర్థశకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మానవతావాది రాహుల్ గాంధీ మార్గదర్శనలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం సింగరేణిలో దిద్దుబాటుకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నివేదనకు స్పందించి సి అండ్ యండి బలరామ్ నాయక్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుల సలహాలతో సుమారు 30 వేల కాంట్రాక్ట్ కార్మికులకు మొట్టమొదటిసారిగా బోనస్ గా రూ. 5 వేలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కార్మిక సంక్షేమాన్ని కాంక్షించే పాలన అని రుజువైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఒడిస్సా లోని నైని బ్లాక్ బొగ్గు గని అన్నారు.
నైనీ గని అనుమతుల కోసం భేషజాలు పక్కన పెట్టి అక్కడి బీజేపీ ముఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి అనుమతులు సాధించి బొగ్గు గని ఉత్పత్తి ప్రారంభించారని స్పష్టం చేశారు. బొగ్గు డిమాండ్ తగ్గుతున్న నేపథ్యంలో రాజస్థాన్ లో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరించే చర్యలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కొత్త గనుల కోసం కనీస ప్రయత్నం చేయలేదని, ఫలితంగా పరిస్థితి ఇట్లాగే కొనసాగితే పదేళ్లలో సింగరేణి మొత్తం మూతపడాల్సిందేనని, ఈ ప్రమాదాన్ని గుర్తించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర ప్రభుత్వానికి నూతన గనులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి కొత్త గనులు కేటాయించవలసిందిగా కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జనక్ ప్రసాద్ చొరవ తీసుకుని కెకె 6 గనిని త్రవ్వేందుకు, ఆర్కే ఓసికి వీలైనంత త్వరగా పర్మిషన్ లు రప్పించి పునప్రారంభించేందుకు సంస్థను ఒప్పించారన్నారు. అదేవిధంగా చెన్నూరులో కూడా నూతన గనిని సంస్థ త్వరలో ప్రారంభించడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ మూసివేసిన గనులలో సాధ్యమైన వాటిని త్రవ్వాలని యజమాన్యంతో చర్చించి అంగీకరించేలా కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తిపైనే కాకుండా కార్మికుల సంక్షేమమారోగ్యంపై ప్రభుత్వం, ఐఎన్టియుసి, సి అండ్ యండి కలిసి హైదరాబాద్ లో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కార్మిక లోకం వాస్తవాలను గ్రహించి ఐఎన్టియుసిని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జెకె ఓసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాబురావు, మాధవరావు, కెఓసి పిట్ సెక్రెటరీ అశోక్, ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

మొదటిపేజీ తరువాయి..
జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# అందరి ఆమోదంతోనే భూభారతి



మొదటిపేజీ తరువాయి..

గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదంని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..


జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు.



సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు. గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..
అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.



## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి..
కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు- సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967